ప్రచురణార్థమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం
సివిల్ అప్పీలు అధికార పరిధి
సివిల్ అప్పీలు నంబరు 4835/2023
[స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నంబరు 4835/2022 నుండి ఉత్పన్నమైనది]

యాదయ్య మరియు మరొకరు .... అప్పీలుదారులు

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు ....ప్రతివాదులు

సహితంగా
సివిల్ అప్పీలు నంబరు 4836/2023
[స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నంబరు 2060/2022 నుండి ఉత్పన్నంమైనది]

సహితంగా
సివిల్ అప్పీలు నంబరు 4837/2023
[స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నంబరు 2350/2022 నుండి ఉత్పన్నంమైనది]

సహితంగా
సివిల్ అప్పీలు నంబరు 4838/2023
[స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నంబరు 2110/2022 నుండి ఉత్పన్నంమైనది]

సహితంగా
సివిల్ అప్పీలు నంబరు 4839/2023
[స్పెషల్ లీవ్ పిటిషన్ నంబరు2185/202 నుండి ఉత్పన్నంమైనది]

సహితంగా
సివిల్ అప్పీలు నంబరు 4840/2023

[స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నంబరు 6714/2022 నుండి ఉత్పన్నంమైనది]

## తీర్పు

**సూర్య కాంత్, న్యాయమూర్తి**

1. అనుమతి మంజూరు చేయబడింది.

2. సింగిల్ జడ్జి తీర్పును కొట్టేస్తూ తెలంగాణ రాష్ట్రం మరియు రెవెన్యూ అధికారులు దాఖలు చేసిన అంతర్గత – కోర్టు (ఇన్ ట్రా – కోర్టు) అప్పీలును అనుమతిస్తూ 31-12-2021 తేదీన ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) వెలువరించిన ఉమ్మడి తీర్పును వ్యతిరేకిస్తూ ఈ అప్పీళ్లు దాఖలయ్యాయి. పర్యవసానంగా, 1960లలో ఆక్రమించబడని భూమిని భూమి లేనివారికి కేటాయించడానికి సంబంధించిన ప్రస్తుత వివాదాలకు కేంద్రంగా ఉన్న 27.01.2007 నాటి మౌలిక ఉత్తర్వు షెడ్యూల్డ్ తరగతులు (హరిజనులు) /షెడ్యూల్డ్ తెగ వ్యక్తుల (గిరిజనులు) [ఇందులో ఇక మీదట గ్రహీతలు (అసైనీలు)గా పేర్కొనబడతారు] సాగు కోసం స్థిరపరచబడింది.

3. ఈ కోర్టుతో సహా వివిధ కోర్టులలో పార్టీల మధ్య అనేక మార్లు జరిగిన సుదీర్ఘ కథాంశం నుండి ఈ అప్పీళ్లు ఉత్పన్నమవుతున్నాయి కాబట్టి , పూర్వ నిర్ణయం (రెస్ జ్యుడికాటా), ఒప్పగింత (అసైన్ మెంట్) దశ మరియు ఒప్పగింత (అసైన్ మెంట్ ) షరతుల ఉల్లంఘనకు తగు విధముగా మా ముందు ప్రస్తావించిన చట్టపరమైన సమస్యలను పరిశీలించే ముందు వాటి గురించి సుదీర్ఘంగా చర్చించడం సముచితం. వాస్తవిక క్రమం ఆరంభించే ముందు ఈ కోర్టు 06-09-2022 నాటి ఉత్తర్వు ప్రకారం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారా సమర్ధవంతమైన న్యాయ నిర్ణయం కోసం గ్రేహౌండ్స్ కమాండో ఫోర్స్ ను పార్టీ ప్రతివాదిగా చేర్చిందని కూడా పేర్కొనవచ్చు. ఎందుకంటే వివాదంలో ఉన్న భూమి దానికి కేటాయించబడిందని పేర్కొనబడింది మరియు దాని దళాలకు శిక్షణ ఇవ్వడానికి అది ఉపయోగించబడుతోంది.

**ఎ. వాస్తవాలు**

4. అప్పటి అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని, రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామ రెవెన్యూ ఎస్టేట్ లో ఉన్న 200 ఎకరాల విస్తీర్ణంగల "అస్తబల్ కంచి" (పూర్తిగా ప్రభుత్వం అధీనంలో ఉన్న భూమిని 'కాంచి' అన్న పదంతో సంబోధిస్తారు) భూమిని గ్రహీతలకు (అసైనీలకు) అప్పగించడానికి మంజూరు చేయబడినట్లుగా తెలియచేసినపుడు ఏ వివాదాల ఆవిర్భావం 28-10-1953 తేదీన ప్రారంభమైంది. ఈ విధానం నిర్ణయంలోనిసముచిత భాగం ఈ విధంగా పేర్కొంది:—

**"ల్యాండ్ రికార్డ్స్ అండ్ సెటిల్ మెంట్ డిపార్ట్ మెంట్ ద్వారా యథావిధి ఫోడి పని తరువాత ప్రత్యేక లావోనీ నిబంధనల ప్రకారం మంచిర్యాల్ గ్రామంలో ఉన్న అస్తబల్ కంచి లోని 200 ఎకరాల విస్తీర్ణం గల సాగుచేయదగిన భూమిని భూమిలేని హరిజనులకు కేటాయించడానికి ప్రభుత్వ అనుమతిని తెలియజేయాలని నన్ను ఆదేశించారు. కంచ యొక్క మిగిలిన ప్రాంతాన్ని వాస్తవంలో ఉంచవచ్చు మరియు ప్రతి సంవత్సరం వేలం వేయవచ్చు." (స్పష్టత అవసరం) (సిక్)**

5. ఈ కమ్యూనికేషన్ తరువాత కలెక్టర్, 07.11.1959 నాటి లేఖలో, చివరకు అర్హులైన వ్యక్తుల నివేదికను సమర్పించి, సంబంధిత భూమియొక్క 'ఫోడి' లేదా ఉపవిభాగాన్ని దాని ఒప్పగింత (అసైన్మెంట్) కు ముందు నిర్వహించాలని ఆదేశించారు.అయితే, రెవెన్యూ అధికారులు తదుపరి పరిశీలన తరువాత, మొదట ప్రతిపాదించిన 200 ఎకరాల విస్తీర్ణానికి బదులుగా 142 ఎకరాల 39 గుంటల భూమి సాగుకు అనువైనదిగా ఉందని కలెక్టర్ 4-6-1996 తేదీ తదుపరి లేఖలో పేర్కొన్నారు. తదనుగుణంగా , రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ 16.08.1960 నాటి తన లేఖలో మంచిరేవుల గ్రామంలోని సర్వే నంబరు 393 లోని 142 ఎకరాల 39 గుంటల విస్తీర్ణంలో ఉన్న భూమికి (ఇందులో ఇక మీదట 'సంబంధిత భూమి' గా పేర్కొనబడుతుంది) కేటాయింపు చర్యలను ప్రారంభించాలని మరియు అర్హులైన వ్యక్తులకు ప్రత్యేక లావోని పట్టా మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత తహశీల్దార్ ను ఆదేశించారు. (విచారణ సమయంలో , 'లావోని' పదానికి 'సాగులోకి తీసుకురావడం' అని అర్థమని మా దృష్టికి తీసుకురా బడింది )

6. ఏ విధమైన పట్టానైనా మంజూరు చేయడానికి ముందు, రాష్ట్ర ప్రభుత్వం ఒప్పగింత (అసైన్ మెంట్) మరియు అన్యాక్రాంతం చేయడాన్ని నియంత్రించే మునుపటి అన్ని ఉత్తర్వులను అధిగమిస్తూ 29-06-1961 [ఇందులో ఇకమీదట , G.O.1122 గా పేర్కొనబడుతుంది] తేదీన ఒక ఉత్తర్వును జారీ

చేసిందన్న విషయం గమనించదగ్గది. ఈ ఉత్తర్వులో ప్రభుత్వ భూముల కేటాయింపు మరియు అన్యాక్రాంతం చేయడం కోసం సమగ్ర మార్గదర్శకాలను అందించింది, మరియు సంబంధిత భూమికి వర్తించే సముచిత భాగం ఈ క్రింది విధంగా ఉంది:–

**"5. నగరంలో గృహ వసతి నిర్మాణానికి వివిధ శాఖల అవసరాలను ప్రభుత్వం అంచనా వేసే వరకు గ్రేటర్ హైదరాబాద్ నగరంలో లేదా నగరం పరిసరాలలోని 10 మైళ్ల పరిధిలో ఖాళీగా ఉన్న భూమిని కేటాయించరాదని లేదా ఇతర విధంగా పరిష్కరించరాదంటూ ప్రభుత్వంఇంకా ఆదేశించింది."**

**7. GO 1122 అమలులోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం 21.10.1961 తేదీన తాత్కాలిక పట్టాలను (ఇందులో ఇకమీదట 'తాత్కాలిక పట్టాలుగా' పేర్కొనబడుతుంది).** ఎంపిక చేయబడిన ప్రతి ఒక్క గ్రహీతకు తాత్కాలిక పట్టాలను (ఇందులో ఇకమీదట 'తాత్కాలిక పట్టాలుగా ' పేర్కొనబడుతుంది) జారీ చేశారు. ఆ విధంగా గ్రహీతకు మంజూరు చేసిన 21.10.1961 నాటి తాత్కాలిక పట్టా లోని విషయాలను పునరుత్పాదన చేయడం వివాదానికి సంబంధించి సరైన విశ్లేషణకు సముచితంగా ఉంటుంది:– అది ఈ కింది విధంగా ఉంది.

**ఫారం–జి (రూల్ 9 (జి) కింద) భూమిని ఆక్రమించడానికి వ్రాతపూర్వక అనుమతి 'లోనీ' నిబంధనల ప్రకారం తహసీల్దార్ఇవ్వాలి) తహసీల్ (తాలూకా) హైదరాబాద్ జిల్లాలోని హైదరాబా ద్ వెస్ట్, మంచిరేవుల గ్రామానికి చెందిన వెంకయ్య కుమారుడు శ్రీ మైలారపు పెద్ద గండయ్య కు ఈ కింది భూమిని ఆక్రమించుకుని పోడీ పనులు పూర్తయ్యేంతవరకు సాగు నిమిత్తం తాత్కాలిక పట్టా మంజూరు చేయబడింది.**

1. గ్రామం పేరు: మంచిరేవుల

2. తాలూకా: హైదరాబాద్ వెస్ట్

3. సర్వే నంబరు:393

4. మొత్తం విస్తీర్ణం: 326.28

5. పట్టా కింద ఇవ్వబడిన విస్తీర్ణం 7 ఎకరాల 6 గుంటలు

6. శిస్తు రూ. 7. 15

7. భూమి యొక్క దశ కంచ

8. వర్గీకరణః మెట్ట

శ్రీ మైలారపు పెద్ద గండయ్య 1961–1962 నుండి ఈ అనుమతి కింద జీవిక కోసం మంజూరు చేసిన భూమికి పన్ను రూపేణా సంవత్సరానికి రూ.7.15 చెల్లించాలి.

పోడి పూర్తయిన తర్వాత, ప్రాంతం మరియు పన్ను నిర్ధారణ రెండూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ (సర్వే అండ్ సెటిల్మెంట్ ) ద్వారా నిర్ణయించబడతాయి. నిర్ణయించిన పన్నును పట్టాదారు చెల్లించవలసి ఉంటుంది. అయితేఈ మార్పు డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ద్వారా పోడి పని యొక్క కాంప్1జోన్ ఫలితంగా అటువంటి మార్పు చేయబడిన తర్వాతి సంవత్సరం నుండి మాత్రమే అమలులోకి వస్తుంది. (బదిలీ చేయలేనిదిగా మంజూరు చేసిన భూమి విషయంలో)కలెక్టర్ నుండి గతంలో పొందిన అనుమతి లేకుండా స్వాధీనతను బదిలీ చేయడానికి గ్రహీతకు అధికారం లేదు. ఆక్రమించుకోవడానికి ఈ అనుమతి భూమిపై గనుల తవ్వకం లేదా దాని నుండి ఖనిజాలను సేకరించే హక్కును ఇవ్వదు. తాటి చెట్లపై హక్కు ప్రభుత్వానికి ఉంటుంది.

సైండ్ /తహసీల్దార్

24.10.1961

హైదరాబాద్ వెస్ట్ "(స్పష్టత అవసరం) (సిక్)

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది )

సంబంధిత భూమి బదిలీకి సంబంధించి పరిమితులను తెచ్చిన కొన్ని ఇతర విధానపరమైన నిర్ణయాలు కూడా ఉన్నాయి, వీటిని మేము ఈ తీర్పు తరువాతి భాగంలో చర్చిస్తాము.అయితే, ఆ తరువాత, తాత్కాలిక పట్టాలు జారీ చేసిన కొన్ని సంవత్సరాలలోనే గ్రహీతలకు శాశ్వత పట్టాలు మంజూరు చేయబడ్డాయని గమనించాలి.అప్పీలుదారులు ఇప్పుడు అసలైన గ్రహీతలద్వారా సంబంధిత భూములలోని వివిధ అంశాల అధికార ప్రాప్తి మరియు యాజమాన్య హక్కులను క్లెయిము చేస్తున్నారు.

8. ఈ పట్టాలను మంజూరు చేసిన తరువాత, దాదాపు మూడు దశాబ్దాల పాటు పరిస్థితి నిష్క్రియగా ఉండిపోయింది. ఇట్లుండగా , కాలక్రమేణా, హైదరాబాద్ నగరం, దేశవ్యాప్తంగా ఉన్న అన్నీ ఇతర రాజధాని నగరాల మాదిరిగానే, వేగవంతమైన పట్టణీకరణ మరియు వేగవంతమైన ఆర్థికాభివృద్ధి కారణంగా అభివృద్ధి చెందింది, భూమిని కొరతగా ఉండే మరియు విలువైన వనరుగా మార్చింది. పర్యవసానంగా, సంబంధిత భూమి విలువ కూడా పెరిగింది. 14.08.1991తేదీన, కేటాయించిన వారందరూ ఒక M.A. బక్ష్ కు అనుకూలంగా (సాధారణ వ్యవహారాధికారం) జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (ఇందులో ఇక మీదట 'జి.పి.ఏ. గా పేర్కొనబడుతుంది) ను అమలు చేసినట్లు గుర్తించబడింది. సాధారణ వ్యవహారాధికారం (జీపీఏ) ఇతర అధికారాలతో పాటు M.A. బక్షకు సంబంధిత భూమి విషయంలో ఈ క్రింది అధికారాలను ఇచ్చింది:–

**“5. చర్చలు జరపడానికి, ఒప్పందాలు కుదుర్చుకోవడానికి మరియు /లేదా సదరు ఆస్తిని లేదా అందులోని ఏ భాగమైనా అటువంటి వ్యక్తి (లు) లేదా సంస్థకు మరియు అటువంటి పరిశీలన కోసం మరియు ఆ విధమైన నిబంధనలు మరియు షరతులపై మరియు అటువంటి ప్రయోజనం(ల) కోసం కౌలుకు ఇవ్వడానికి లేదా లైసెన్సు ఇవ్వడానికి మా న్యాయవాదితన సంపూర్ణ వివేచనానుసారం సబబుగా ఉన్నట్లు భావించే ప్రయోజనం (ల) కోసం.**

**6. చర్చించడం మరియు అంగీకరించడం మరియు/లేదా ఒప్పందం కుదుర్చుకోవడం, సదరు ఆస్తిని విక్రయించడం/అభివృద్ధి చేయడం/లీజుకు ఇవ్వడం/ సదరు ఆస్తిని తాకట్టు పెట్టడం లేదా విక్రయించడం, అన్యాక్రాంతంచేయడం, కౌలుకు ఇవ్వడం , తాకట్టు పెట్టడం, అప్పగించడం లేదా సదరు ఆస్తినిగని లేదా అందులోని కొంత భాగాన్నిగాని ఆ విధమైన వ్యక్తి (లు) లేదా సంస్థకు బదిలీ చేయడం మరియు అటువంటి నిబంధనలు మరియు షరతులపై అటువంటి పరిశీలనకోసం మరియు అటువంటి ప్రయోజనం(ల) కోసం పేర్కొనబడిన న్యాయవాది తన సంపూర్ణ విచక్షణతో సరిపోతుందని భావించవచ్చు మరియు దాని ప్రతిఫలం సేకరించి స్వీకరించడానికి మరియు దాని కోసం చెల్లుబాటు అయ్యే రసీదులను ఇవ్వడానికి.**

**7. రహదారులు, మురుగునీటి పారుదల కనెక్షన్లు, నీటి కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్లు మొదలైనవి ఏర్పాటు చేయడం ద్వారా మరియు లేదా వ్యక్తిగత/బహుళ అంతస్తుల, నివాస/వాణిజ్య భవనాలను ఏ వ్యక్తి (లు), సంస్థలు, కంపెనీ/కంపెనీలతో లేదా సొసైటీ/సొసైటీలతో మా న్యాయవాది తన**

**సంపూర్ణ వివేచనానుసారము సబబుగాన్నట్లుగా భావించే నిబంధనలు మరియు షరతులపై నిర్మించడం ద్వారా సదరు ఆస్తిని అభివృద్ధి చేయడానికి ఒప్పందం (లు) కుదుర్చుకోవడం."**

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

9. ఆ తరువాత, పైన పేర్కొన్న జిపిఎ ప్రకారం, ఎం. ఎ. బక్ష్ జనవరి 1992 నుండి అక్టోబర్ 1992 మధ్యకాలంలో సంబంధిత భూమిలో కొంత భాగాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారు, ఇది పత్రాల్లో ఉంచబడిన అమ్మకపు పత్రాల ద్వారా పార్టీలు మా దృష్టికి తీసుకువచ్చారు.ఈ అమ్మకపు పత్రాలను పరిశీలించినప్పుడు, గమనించదగ్గ ఒక కీలకమైన అంశం ఏమిటంటే, ఎం. ఎ. బక్ష్ ప్రతి అమ్మకపు పత్రంలో పేర్కొన్న విధంగా ఈ భూమిని నివాస కాలనీని పోలిన విధంగా చిన్న ప్లాట్ లుగా విభజించాలని భావించారు. ఎంతుకంటే ప్రతి అమ్మకపు పత్రానికి ఏకైక ప్లాట్ నంబరు కేటాయించబడింది. సైట్ ప్లాన్ లు కూడా దానికి జోడించబడ్డాయి.

10. ఎం. ఎ. బక్ష్ సంబంధిత భూమిని నివాస కాలనీగా విక్రయించే ప్రక్రియను నిర్వహిస్తున్న సమయంలో, అతను భూమిలేని పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూ మిని బదిలీ చేయడాన్ని నిషేధించే ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ (బదిలీల నిషేధం) చట్టం , 1977 (ఇందులో ఇకమీదట '1977 చట్టం'గా పేర్కొనబడుతుంది) లోని నిబంధనలను చూసినట్లుగా తెలుస్తోంది, ఇది భూమిలేని క్రయ విక్రయాలు నిర్వహించడంలో కాదగ్గ ఉచ్చు ఉన్నదని గ్రహించి , అతను సంబంధిత మండల్ రెవెన్యూ అధికారికి 18.09.1992 నాటి లేఖ ద్వారా వివరణ కోసం దరఖాస్తు చేసి, 1977 చట్టంయొక్క వర్తింపు గురించి అడిగారు , ఎం. ఎ. బక్ష్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ మండల్ రెవెన్యూ అధికారి 23.09.1992 తేదీ మెమో ద్వారా ఈ విధంగా వివరించారు.–

**" మిస్టర్ మైలారం జంగయ్య యొక్క జి.పి.ఏ. పట్టాదారు అయినటువంటి పిటిషనర్ శ్రీ ఏం.ఏ.బక్ష్ మరియు ఇతరులు తహశీల్దార్ జారీ చేసిన వ్రాతపూర్వక అనుమతి ప్రకారం, హైదరాబాద్ వెస్ట్ లోని మంచిరేవుల గ్రామంలోని సర్వే నంబరు 393 లోని 143-00 ఎకరాల విస్తీర్ణం గల భూమిని లౌనీ నిబంధనలు , 1950 లోని నిబంధన 9 (జి) కింద ఫారం (జి) ప్రకారం శ్రీ మైలారం**

**జంగయ్య ఇంకా అదే గ్రామానికి చెందిన ఇతరులు (19) హరిజనులు ఆక్రమించుకోవడానికి సూచన నంబరు ఏ6/8524/80 అందించబడిందని తెలియజేయ బడింది. ఆతరువాత 1965 లో సదరు భూమిని పైన పేర్కొన 20 మండి వ్యక్తుల పేరిట లౌనీ పట్టా చేసి సర్వే నంబర్లు 393/1 నుండి 393/20 7 ఎకరాల 6 గుంటల వరకు , ప్రతి వ్యక్తికి ఉప విభగాలుగా చేయబడింది. లౌని నియమాలు 1950 లోని నియమం 9 (జి) ప్రకారం, అమ్మకం ధృవీకరణ తర్వాత మాత్రమే ఫారం (జి) లో వ్రాతపూర్వక అనుమతి జారీ చేయబడుతుంది. ఆంధ్ర ప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (బదిలీల నిషేధం) చట్టం, 1977 నిబంధనలవల్ల అటువంటి భూముల అమ్మకం నెరవేరదు. (సిక్) (స్పష్టత అవసరం)**

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

11. మండల్ రెవెన్యూ అధికారి ఈ వివరణ ఇచ్చినప్పటికీ, 1992 అక్టోబరులో ఎం. ఎ. బక్ష్ కు అనుకూలంగా అమలు చేసిన జిపిఎను కొంతమంది గ్రహీతలు (అసైనీలు) రద్దు చేశారు, బహుశా రాష్ట్ర అధికారులు సంబంధిత భూమి కేటాయింపును రద్దు చేస్తారనే భయంతో.వారు ఒక బహిరంగ నోటీసును కూడా జారీ చేశారు, అందులో వారి తరపున ఎం . ఎ. బక్ష్ గనక ఏదైనా అమ్మకం అమలు జరిపేతే అది బద్ధుని చేయజాలదని ప్రకటించారు.

12. ఒక సంవత్సరం వేగంగా గడిచిన తరువాత దాదాపు 1993 నవంబరులో, పోలీసు శాఖ తన ప్రత్యేక దళాల కోసం నిర్వహణ కేంద్ర కార్యాలయం మరియు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి మంచిరేవుల గ్రామంలో భూమి కోసం అభ్యర్థనను పంపింది, దీనిని ఇప్పుడు 'గ్రేహౌండ్స్ కమాండో ఫోర్స్' అని పిలుస్తారు. రెవెన్యూ అధికారులు వారి రికార్డులను విశ్లేషించినప్పుడు మాత్రమే సంబంధిత భూమి మరియు దానితో సంబంధం ఉన్న చట్టపరమైన బలహీనతలు పార్టీల మధ్య ప్రస్తుత న్యాయ పోరాటం మొదలుకావడంవంటి వాటిపైన వారి దృష్టి పడింది.

**13.** ఆ తరువాత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సంబంధిత భూమి అప్పగింత (అసైన్మెంట్) ను రద్దు చేయాలని ప్రతిపాదిస్తూ 28.03.1994 [ఇందులో ఇకమీదట ఫస్ట్ ఎస్ సి ఎన్ గా పేర్కొనబడుతుంది) తేదీతో షోకాజ్ నోటీసు జారీ చేసింది. రద్దుకు గురించిన కారణాలను ఉన్న మొదటి ఎస్ సి ఎన్ యొక్క సంబంధిత భాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

"ఈ సమస్యను నియమరీత్యా పరిస్థితి మరియు ఇతర విధంగా వివరాత్మకంగా పరిశీలించారు మరియు ఆరోపించిన అప్పగింత (అసైన్మెంట్) క్రమరహితంగా, చట్టవిరుద్ధంగా మరియు ఈ క్రింది కారణాల ఆధారంగా రద్దు చేయదగినదిగా కనుగొన్నారుః

(i) జారీ చేయబడిన ఫారం జి సర్టిఫికేట్ తాత్కాలిక జీవికకి సంబంధించినది అందువల్ల ఫసల్ పట్టీ 1961-62 లో అమలు చేయడం చట్టవిరుద్ధం.

(ii) ఆరోపించిన అప్పగింత (అసైన్మెంట్) లావోని రూల్స్, 1950కి బదులుగా అసైన్ మెంట్ రూల్ , 1958 కింద జరుపబడి ఉండాల్సింది.

(iii) 29-06-1961 నాటి G.O. నంబరు 1222 లో జారీ చేయబడిన అప్పగింత (అసైన్ మెంట్) నిషేధ ఉత్తర్వులకు విరుద్ధంగా ఈ అప్పగింత (అసైన్ మెంట్) ఉంది

(iv) తాత్కాలిక జీవిక కోసం ఫారం జి సర్టిఫికేట్ జారీ చేసిన తరువాత ఉప విభాగాలు జరగలేదు మరియు అనుబంధ సేత్వార్ జారీ చేయబడింది, అందువల్ల ఆరోపించబడిన అప్పగింత (అసైన్మెంట్) అంతిమమైనది కాదు మరియు తాత్కాలిమైన జీవిక ధృవీకరణ పత్రాలను అప్పగింత (అసైన్ మెంట్) పట్టాలుగా పరిగణించలేము.

(v) భూమి సాగుకు పనికిరాదని, తద్వారా ఆపాదించబడిన అప్పగింత (అసైన్ మెంట్) సక్రమంగా లేదని మరియు దురుద్దేశపూరిత ఉద్దేశ్యాన్ని సూచిస్తుంది

(vi) ఆరోపించబడిన గ్రహీతలు (అసైనీలు) భూమిని సాగు కోసం పెట్టలేదు, బంజరు భూమిగా ఉంచారు, తద్వారా వారు లావోని రూల్స్, 1950 లోని రూల్ 19 లో నిర్దేశించిన షరతును ఉల్లంఘించారు.

(vii) పేర్కొనబడిన గ్రహీతలు (అసైనీలు) అప్పగింత (అసైన్ మెంట్) షరతునుఉల్లంఘిస్తూ, ఆ భూమిని విక్రయించడానికి శ్రీ ఎం. ఎ. బక్ష్ కు అధికారం ఇస్తూ వారికి అనుకూలంగా (సాధారణ వ్యవహారాధికారాన్ని) ఒక జిపిఎను రాసి ఇచ్చారు."

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

14. తమను తొలగిస్తారేమోనన్న భయంతో గ్రహీతలు (అసైనీలు) హైకోర్టును ఆశ్రయించారు, సమయానికి ముందే రిట్ పిటిషన్ దాఖలు చేయబడిందని పేర్కొంటూ ఒక వారంలోగా వివరణ దాఖలు చేయాల్సిందిగా ఆదేశిస్తూ హైకోర్టు 3-5-1994 తేదీన ఉత్తరువులు వెలువరించింది. అయితే

సంజయిషీ కోరే ప్రొసీడింగులు పెండింగులో ఉన్నందున వాటిని తొలగించకుండా రక్షించింది. అప్పగింత (అసైన్మెంట్) చట్ట ప్రకారం చెల్లుబాటు అవుతుందని , సంబంధిత భూమీ కేటాయించినవారు కలెక్టర్ ముందు తమ వివరణను దాఖలు చేశారు, అమ్మడానికి అటువంటి ప్రతిబంధకం లేదంటూ గ్రహీతలు (అసైనీలు) క్రమంగా కలెక్టర్ ముందు వివరణ దాఖలు చేశారు.

**15. అసాధారణంగా జిల్లా కలెక్టర్ కు బదులుగా , ప్రొసీడింగులను జిల్లా రెవెన్యూ అధికారికి అప్పగించారు.** 15.09.1994 తేదీ నాటి తన ఉత్తర్వులో జిల్లా రెవెన్యూ అధికారి ఫస్ట్ ఎస్ సి ఎన్ నిర్వహణీయమైనది కాదని పేర్కొన్నారు. ఈ పరిణామం కారణంగా జిల్లా కలెక్టర్ 3-1-1995 తేదీ నాటి ఉత్తర్వు ద్వారా 1317 ఫస్లీ (ఇందులో ఇక మీదట 1317 ఫస్లీ చట్టం ' గా పేర్కొనబడుతుంది) తెలంగాణ ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ లోని సెక్షన్ 166బి ప్రకారం తనకు సంక్రమించిన పున:సమీక్ష అధికారాలను ఉపయోగించారు మరియు తదుపరి విచారణ/ఉతర్వులు పెండింగులో ఉండగా జిల్లా రెవెన్యూ అధికారి ఆమోదించిన 15.09.1994 నాటి ఉత్తర్వులను సస్పెండ్ చేశారు. ఆ తరువాత, 3-1-1995 నాటి ఉత్తర్వును ధృవీకరించాల్సిందిగా కలెక్టర్ రెవెన్యూ శాఖ కార్యదర్శికి లేఖ పంపారు, కానీ 1317 ఫస్లీ చట్టములోని సెక్షన్ 166బి ప్రకారం గ్రహీతలకు (అసైనీలకు) ఎటువంటి నోటీసు ఇవ్వనందున, ప్రభుత్వం సదరు ఉత్తర్వును ధృవీకరించాలనే అభ్యర్ధనను తిరస్కరించింది. చివరికి , గ్రహీతలకు (అసైనీలకు) నోటీసులు జారీ చేయబడ్డాయి మరియు ప్రభుత్వం 24.01.1996 నాటి మెమో ద్వారా 03.01.1995 నాటి ఉత్తర్వును ఆమోదించింది. ఆ తర్వాత తుది ఆదేశాలు విచారణ పూర్తి అయిన తర్వాత జారీ చేయాలని కూడా ఆదేశించింది.

16. గ్రహీతలు (అసైనీలు) 03.01.1995 నాటి కలెక్టర్ ఉత్తర్వుతోపాటు, 24.01.1996 నాటి మెమోకు వ్యతిరేకంగా వేర్వేరు రిట్ పిటిషన్ లు దాఖలు చేశారు, ఈ రెండూ కూడా1317 ఫస్లీ చట్టం సెక్షన్ 166బి కింద పునస్సమీక్ష అధికారాన్ని ప్రారంభించడం అనేది 34 సంవత్సరాలకు పైగా అనవసరమైన ఆలస్యం తర్వాత ఒప్పగింత (అసైన్మెంట్) ను చెల్లనిదిగా చేయడానికి అసమంజసమైన మరియు ఏకపక్ష ప్రయత్నము అనే ప్రతిపదికన కోర్టు ఆదేశాలను పక్కన పెట్టిన 01-09-1997 నాటి వివేకవంతులైన సింగిల్ జడ్జి యొక్క ఉమ్మడి ఉత్తర్వు ప్రకారం నిర్ణయించబడ్డాయి. 01-09-1997 నాటి ఉత్తర్వులకు వ్యతిరేకంగా అంతర్గత కోర్టు (ఇంట్రా-కోర్టు) అప్పీల్ ను కూడా హై కోర్టు ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) 14-9-1998 తేదీ నాటి ఉత్తర్వు ద్వారా కొట్టివేసిన విషయం గమనార్హం.

17. రాష్ట్ర ప్రభుత్వం ఈ కోర్టులో 14-09-1998 నాటి హై కోర్టు ఉత్తర్వును ఆక్షేపించింది మరియు ఈ కోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఏ.పి. వర్సెస్ గుడేపు సాయిలూ (2000) 4 యస్ సి సి 625 గా నివేదించిన తీర్పులో 15-9-1994 తేదీనటి ఉత్తర్వుకు ముగింపు పలికిన జిల్లా రెవెన్యూ అధికారి ముందు నిర్వహించిన ప్రొసీడింగులు సమర్ధనీయమైనవి కానందున , రాష్ట్ర అప్పీలు అనుమతించబడింది. ముఖ్యంగా 3-5-1994 నాటి ఉత్తర్వులో హై కోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా , ప్రొసీడింగులు కలెక్టర్ ముందు జరిగి ఉండాల్సిందని కూడా తీర్పు ఇవ్వబడింది. అందువల్ల, 03-01-1995 నాటి తన ఉత్తర్వు ద్వారా ప్రారంబించిన ప్రొసీడింగులను పూర్తి చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు, తరువాత 24-01-1996 నాటి మెమో ద్వారా అది ఆమోదించబడింది. ఈ 28-04-2000 నాటి ఈ కోర్టు తీర్పులో సంబంధిత భాగం ఈ క్రింది విధంగా ఉంది:-

"జిల్లా రెవెన్యూ అధికారి జారీ చేసిన ఉత్తర్వులకు సంబంధించినంతవరకు హైకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని మేము అంగీకరించలేము. ప్రతివాదులకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సమాధానంగా వారు సమర్పించాల్సిన వివరణను వినడానికి మరియు పరిష్కరించడానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు విధిలేఖనం (మ్యాండమస్) రిట్ జారీ చేయబడినందున , హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన విషయాన్ని పరిశీలించే అధికారం జిల్లా రెవెన్యూ అధికారి పరిధిలో లేదు. వాస్తవానికి , షోకాజ్ నోటీసుకు వివరణను కలెక్టర్ ముందు సమర్పించాల్సి ఉంది మరియు కలెక్టర్ మాత్రమే ఈ విషయాన్ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కలెక్టర్ ప్రారంభించిన చర్య మరియు రాష్ట్ర ప్రభుత్వం అతని ఉత్తర్వును ధృవీకరించడం అనేవి ప్రతివాదులు మధ్యంతర (తాత్కాలిక) దశలో సవాలు చేయడానికి బదులుగా తుది రూపం తీసుకోవడానికి అనుమతించాల్సిన విషయాలు. ఆ విధమైన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) ల్యాండ్ రెవెన్యూ చట్టం , 1317 ఫస్లీలోని సెక్షన్ 166 బి మరియు 166 సి లోని నిబంధనలకు సంబంధించి విద్యావంతులైన న్యాయవాది చేసిన వాదనల పూర్వాపరాల (మెరిట్స్) లోకి వెళ్లవలసిన అవసరం లేదు.

అందువల్ల , 1996 జనవరి 24 నాటి ఉత్తర్వు ద్వారా ప్రభుత్వం ఆమోదించిన 1995 జనవరి 3 నాటి ఉత్తర్వు ద్వారా ప్రారంభించిన కార్యకలాపాలను చట్ట ప్రకారం త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ను ఆదేశిస్తూ మేము చివరకు ఈ అప్పీలును పరిష్కరిస్తున్నాము."

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

18. పర్యవసానంగా , మొదటి ఎస్.సి.ఎన్.కి అనుగుణంగా కలెక్టర్ కొత్తగా , గ్రహీతలు (అసైనీలు) కు17-08-2001 తేదీన నోటీసు తిరిగి జారీ చేయడం ద్వారా మళ్లీ ప్రొసీడింగులన ప్రారంభించారు , వీరిలో చాలా మందికి ఇప్పుడు అప్పీలుదారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు , కలెక్టర్ ద్వారా అప్పగించబడిన అధికారాలను వినియోగించుకొని జాయింట్ కలెక్టర్ ద్వారా కార్యకలాపాలు చేపట్టబడతాయని తెలియజేశారు. అప్పీలుదారులు 27.08.2001 తేదీన తాజా వివరణ(లు) ఇచ్చారు, తత్ఫలితంగా జాయింట్ కలెక్టర్ కార్యాలయం 22-12-2001 నాటి పునరారంభ ఉత్తర్వును ఈ కింది విధంగా గుర్తిస్తూ రాష్ట్రనికి అనుకూలంగా ఆమోదించింది:-

"పైన వివరించిన పరిస్థితుల దృష్ట్యా , అప్పగింత (అసైన్ మెంట్) సక్రమంగా లేనందున , గ్రహీతలు (అసైనీలు) అప్పగింత (అసైన్ మెంట్) షరతులకు విరుద్ధంగా భూమిని విక్రయించారు మరియు అప్పగించబడిన భూమి కూడా నగరీకరించబడినందున మరియు సేద్యానికి ఇక ఏ మాత్రం ఉపయుక్తం కానందున రంగా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జారీ చేసిన నంబరు డి1/275/94 తేదీ 15-9-1994 ప్రొసీడింగులను సమర్థించడానికిగాని లేదా రాజేంద్ర నగర్ మండలంలోని మంచిరేవుల గ్రామానికి చెందిన సర్వే నంబరు 393/1 నుండి 393/20 లో ఉన్న భూమి ఎ.142.39 పూర్తి విస్తీర్ణంగల భూమిని గ్రహీతలకు (అసైనీలకు) తిరిగి ఇవ్వడానికిగాని నాకు ఎటువంటి కారణం కనిపించడంలేదు. ఆ భూమిని ప్రభుత్వ భూమిగానే కొనసాగించాలి. యధోచితంగా రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జారీ చేసిన ప్రొసీడింగులు నంబరు డి 1/275/94 తేదీ 15-9-1994" (సిక్) (స్పష్టత అవసరం) పక్కకు పెట్టి కేసు పరిష్కరించడమైనది.

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

19. 22-12-2001 నాటి జాయింట్ కలెక్టర్ ఉత్తర్వు హై కోర్టులో సవాలు చేయబడింది. హై కోర్టు 04-04-2002 తేదీ ఉత్తర్వులో గుడేపు సాయిలూ కేసులో (ఇంతకుముందు చెప్పబడినదే) (ఇ-బిడ్)ఈ కోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకుని మొదటి ఎన్ సి ఎన్ తీర్పు ఇవ్వడానికి జాయింట్ కలెక్టర్ కు అధికారపరిధి లేదని అభిప్రాయపడుతూ ప్రొసీడింగులను నిర్వహించాలని మరియు అన్నీ పార్టీలకు నోటీసు ఇచ్చిన తరువాత సముచితమైన ఉత్తర్వులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది. ఫలితంగా , జిల్లా కలెక్టర్ ముందు ప్రొసీడింగులు నిర్వహించబడ్డాయి మరియు 15-03-2003 నాటి పునరారంభ ఉత్తర్వు రాష్ట్రానికి అనుకూలంగా ఆమోదించబడింది. 22-12-

2001 మరియు 15-03-2003 తేదీల ఈ పునరారంభ ఉత్తరువులు దగ్గర దగ్గరగా ఒకేలా ఉన్నాయన్న తర్కం గమనార్హం.

20. అప్పీలుదారులు 15-03-2003 నటి పునరారంభ ఉత్తర్వును సవాలు చేశారు. హైకోర్టు 21-04-2006 తేదీన ఉత్తర్వులు వెలువరిస్తూ దానిని , అలాగే మొదటి ఎస్ సి ఎన్ ను పక్కన పెట్టింది, ప్రధానంగా తీర్పులోని ఈ కింది పేరాలో సంక్షిప్తంగా వివరించిన కారణాల కారణంగా:-

"14. చట్టం సెక్షన్ 166 బి కింద సమీక్ష అధికారాలను ఉపయోగించడం ద్వారా ఒప్పగింతలను (అసైన్ మెంట్ లను) రద్దు చేయవలసిన ప్రధాన కారణం గ్రహీతలు (అసైనీలు) పూర్వహితం కలిగివున్న వ్యక్తులకు అనుకూలంగా జిపిఎను అమలు చేయడం. ఈ రోజు నాటికి , జిపిఎ దారు సజీవంగా లేడు మరియు ఏదైనా సాధారణ వ్యవహారాధికారం (పవర్ ఆఫ్ అటార్నీ) ఉన్నప్పటికీ, అది అతని మరణంతో నిలిచిపోతుంది. అందువల్ల, జిల్లా రెవెన్యూ అధికారి తనంతట తానుగా సమీక్షించుకోవడానికి ఎటువంటి కారణం ఉండదు. మరో విషయం ఏమిటంటే, పిటిషనర్లు మరియు వారి పూర్వహితం కలిగివున్న వ్యక్తులకు అనుకూలంగా చేసిన ఒప్పగింతలు అసైన్ మెంట్లు ఉనికిలో అప్పటి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయా. దాదాపు 40 సంవత్సరాల తరువాత ఆ సమస్యను పరిశీలించాల్సిన అవసరం ఉంది. లావోని పట్టా సర్టిఫికెట్లు 1950 లావోని నిబంధనల ప్రకారం జారీ చేయబడ్డాయి. కేవలం కొన్ని ఇతర నిబంధనలను ప్రత్యామ్నాయంగా మార్చడం ద్వారా ఆ నియమాలు సవరించబడినందున, జిల్లా రెవెన్యూ అధికారి లేదా జిల్లా కలెక్టర్ స్వబుద్ధితో చట్టంలోని సెక్షన్ 166-బి ప్రకారం సమీక్షకు వినియోగించడానికి ఇది ఒక ఆధారం కాదు.

15. పైన పేర్కొన్న చర్చను దృష్టిలో ఉంచుకుని , జిల్లా రెవెన్యూ అధికారి , ఆర్.ఆర్. జిల్లా జారీ చేసిన షోకాజ్ నోటీసు చట్టబద్ధమైనది మరియు సరైనది కాదని నిర్ణయించాను. ఒకసారి షోకాజ్ నోటీసును పక్కన పెట్టినపుడు రిట్ పిటిషన్లలో సవాలు చేయబడిన ఉత్తర్వులు జారీ చేయబడానికి జాయింట్ కలెక్టర్ అవలంబించిన ఆధారం సువ్యవస్థితమైనదని చెప్పడానికి లేదు. కేసు నుంచి సెలవు తీసుకునే ముందు, ఒప్పగింత (అసైన్ మెంట్) ఆర్డర్ లో విధించిన షరతులకు ఏదైనా ఉల్లంఘన జరిగి ఉంటే, చట్ట నిబంధనలకు అనుగుణంగా దానిని రద్దు చేయడానికి ప్రభుత్వానికి ఎల్లపుడూ స్వేచ్ఛ ఉంటుందని చెప్పడం సమయోచితమని నేను భావిస్తున్నాను." (సిక్) (స్పష్టత అవసరం)

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

21. హై కోర్టు మంజూరు చేసిన పైన పేర్కొన్న స్వేచ్ఛను దృష్టిలో ఉంచుకుని , డెప్యూటీ కలెక్టర్-సహిత-మండల్ రెవెన్యూ ఆఫీసర్ 11-12-2006 (ఇందులో ఇక మీదట 'రెండో ఎస్ సి ఎన్ ' గా పేర్కొనబడుతుంది) తేదీన తాజా షోకాజ్ నోటీసును జారీ చేశారు, ఇందులో కేటాయించిన వారి జి పి ఎ దారు హోదాలో ఏం.ఎ. బక్ష్ నమోదు చేసిన అమ్మకపు పాత్రల వాస్తవాన్ని యధోచితంగా గమనించారు మరియు 1977 చట్టం ప్రకారం సంబంధిత భూమిని తిరిగి ప్రారంభించవలసి ఉందని నిర్ధారించబడింది. రెండవ ఎస్.పి.ఎన్ యొక్క సంబంధిత భాగం ఈ క్రింది విధంగా ఉంది:-

"పైన చూపబడిన అమ్మకపు లావాదేవీలు అనుమతించబడవు మరియి అవి చెల్లవు.

ఆంధ్ర ప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ (బదిలీ నిషేధం) చట్టం , 1977 లోని సెక్షన్ 3 సబ్ సెక్షన్ (2) నిబంధనకు విరుద్ధం. ఈ చట్టం యొక్క నిషేధాల ప్రకారం మీకు అప్పగించబడిన భూమిని విక్రయించడానికి నిషేధం ఉంది , అందువల్ల పైన పేర్కొన్న అమ్మకపు లావాదేవీలు చెల్లవు.

ఎ.పి. అసైన్డ్ ల్యాండ్ (బదిలీ నిషేధం) చట్టం, 1977 లోని సెక్షన్ 4 ప్రకారం మంచిరేవుల గ్రామంలోని ఒప్పగించిన సర్వే నంబర్లు 393/1 నుండి 393/20 వరకు గల భూములకు సంబంధించి సెక్షన్ 3 లోని సబ్-సెక్షన్ (1) నిబంధనను గ్రహీతలు (అసైనీలు) ఉల్లంఘించారని సంతృప్తి చెందారు .అందువల్ల సంబంధితభూమిని చట్టానుసారం ప్రభుత్వం స్వాధీనంలోకి ఎందుకుతిరిగి తీసుకోరాదో మీరు ఇందు మూలంగా కారణం చూపండి. (సిక్) స్పష్టత అవసరం.

రెండవఎస్.సి.ఎన్ జారీ చేసిన తరువాత, అప్పీలుదారులు సమర్పించారు. మరియు అందుకు అనుగుణంగానే ప్రొసీడింగులు జరిగాయి.

22. చివరికి, రెండవఎస్.సి.ఎన్ 27.01.2007 నాటిపునఃప్రారంభఉత్తర్వుగాముగిసింది, ఇందులో గ్రహీతలు (అసైనీలు) ఆభూమిని జిపిఎ ద్వారా ఎం.ఎ.బక్షకు అన్యాక్రాంతం చేసినట్లుగుర్తించబడింది, వారు ఆభూమిని తదుపరి కొనుగోలు దారులకు చిన్న చిన్న ప్లాట్ల రూపంలో విక్రయించారు . ఈ లావాదేవీలు 3 (1), 3(2), 3(3) మరియు 3(4) నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని నిర్ధారించబడింది. 1977 చట్టముమరియుతదనుగుణంగా, సంబంధిత భూమిని సెక్షన్ 4 ప్రకారం పున:ప్రారంభించాలని ఆదేశించబడింది. 27.01.2007 నాటి పునఃప్రారంభ ఉత్తర్వు కూడా చాలా

వరకు సంబంధిత భూమి ఇప్పటికీ బీడుగా ఉందని మరియు, గండ శిలలతోనూ, బండరాళ్లతోను కుడి ఉన్నందున సాగు చేయడానికి తగినది కాదని గుర్తించింది.

23. అప్పీలుదారులు ఒక రిట్పిటిషన్లో హైకోర్టులో 27.01.2007 నాటి పునఃప్రారంభం ఉత్తర్వును సవాలు చేశారు , ఇది 05.02.2010 నాటితీర్పుద్వారా ప్రాథమికంగా రెండు కారణాలపై వారికి అనుకూలంగా నిర్ణయించబడింది –మొదటిది రెండవ SCN మరియు 27.01.2007 నాటిపునఃప్రారంభ ఉత్తర్వు సంబంధిత భూమికి సంబంధించి ఒకే విధమైన సమస్యలను లేవనెత్తాయి, ఇది ఇప్పటికే హైకోర్టు 21.04.2006 నాటి ఉత్తర్వు ద్వారా నిర్ణయించింది . అందువల్ల , రెండవ ఎస్.సి.ఎన్ నుండి వెలువడే ప్రొసీడింగులు పునర్విచారణ నిషేధ (రెస్ జుడికాటా) సూత్రం మరియు చట్ట ప్రక్రియ దుర్వినియోగ ద్వారా నిరోధించబడ్డాయి ; రెండవది, ఒప్పగింతలు (అసైన్ మెంట్లు) తదుపరి జీ.ఓ. 1122 ద్వారా కాకుండా 1950లోని లావోని నిబంధనల ద్వారా అధీనంలో ఉంచ బడతాయి ఎందుకంటే స్వాధీనం 1940లో జిఓఎం 1122 అమలులోకి వచ్చిన తేదీ కంటే చాలా ముందుగానే మంజూరు చేయబడింది . తదనుగుణంగా సింగల్ జడ్జి ప్రకారం సంబంధిత భూమిని రద్దు చేయడానికి సంబంధించి 21.04.2006 నాటి మునుపటి హైకోర్టు ఉత్తర్వులో మంజూరు చేయబడిన స్వేచ్ఛ ఒప్పగింత (అసైన్ మెంట్) షరతులకు 'భవిష్యత్ ఉల్లంఘన'కు సంబంధించినదని మాత్రమేనని పేర్కొనడం కూడా ఉపయుక్తంగా ఉంటుంది.

24. సింగల్ జడ్జి ఉత్తర్వు కోపం తెప్పించడంతో రాష్ట్ర హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం (డివిజన్బెంచ్) ముందు అంతర్గత-కోర్టు (ఇన్ ట్రా-కోర్టు) అప్పీల్ను దాఖలు చేసింది. 27.01.2007 నాటి పునఃప్రారంభ ఉత్తర్వును ఈ క్రింది కారణాల వల్ల స్థిర పరుస్తూ ప్రతివాదులకు అనుకూలంగా రిట్ అప్పీలు అనుమతించబడింది.

ఎ) రెండవ ఎస్.సి.ఎన్. కింద ప్రొసీడింగులు పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రెస్జుడికాటా) లేదా సంభావిత పుర్వ నిర్ధారిత సిద్దాంతం (కన్ స్ట్రక్టివ్ రెస్ జుడికాటా) ద్వారా దెబ్బతినలేదు , ఎందుకంటే ఇది ఎం .ఎ.బక్ష్ అమలు చేసిన అమ్మకపు పత్రాలు మరియు 1977 చట్టము కింద పర్యవసానంగా తీసుకున్న చర్యలకు సంబంధించినది , ఇది హైకోర్టు 21-04-2006 తేదీన మొదటి ఎస్.సి.ఎన్. ను పక్కన బెడుతూ వెలువరించిన ఉత్తర్వులలో నిర్ణయించిన వివాదాంశం కాదు.

బి) సింగిల్ జడ్జి 21.04.2006 నాటి ఉత్తర్వులో మంజూరు చేసిన స్వేచ్ఛను నూతన రద్దు ప్రొసీడింగులను సంబంధించి పొరపాటుగా అన్వయించుకున్నారు. రద్దు చేసే చర్యలు కేవలం భవిష్య

కేటాయింపు (అసైన్మెంట్) షరతులను ఉల్లంఘించినందుకు మాత్రమే ఉంటుంది, ఎందుకంటే చెప్పిన ఉత్తర్వులో ప్రయోగింపబడిన మాటల నుండి అలాంటి అనుమితిని పొందలేము . ఈ వివరణ వాస్తవంగా 21.04.2006 నాటి ఉత్తర్వును తిరిగి వ్రాయడం వంటిదేనని కూడా తీర్పు నిర్ధారించబడింది, ముఖ్యంగా దానికి వ్యతిరేకంగా పున: సమీక్ష పిటిషన్ , స్వేచ్ఛను మంజూరు చేసే సంబంధిత భాగాన్ని తొలగించాలని కొరడాన్ని హైకోర్టు నిర్దిష్టంగా కొట్టివేసింది.

సి) 1950 నాటిలావోని నిబంధనల ప్రకారం లేదా 1958 నాటి సవరించిన ఒప్పగింత (అసైన్ మెంట్) నిబంధనల ప్రకారం భూమి అన్యాక్రాంతం చేయబడలేదు, అందువల్ల ఇది 1977 చట్టములో సమకూర్చినవిధంగా 'అప్పగించబడిన భూమి ' నిర్వచనం పరిధిలోకి వస్తుంది . అప్పగించబడిన భూమిపై నియంత్రణ పాలన వర్తించే సమస్య గుడేపు సాయిలూ కేసులో ఈ కోర్టు వెలువరించిన తీర్పు ద్వారా పరిష్కరించబడింది (గుడెపు సాయిలూ) (ఎన్3)

ఈ సందర్భంలో సంబంధిత భాగం ఈ క్రింది విధంగా ఉంటుంది:-

**"ఆవిధంగా, ప్రాథమిక లావోనిరూల్స్, 1950 కిందఅలాగే 1958లో ప్రచురించబడిన సవరించిన విధానము కింద , అప్పగించబడిన భూమిని అన్యాక్రాంతం చేయడం నిషేధించబడింది . లావోని రూల్స్, 1950 కింద, అన్యాక్రాంతం లేదా సవరించిన విధానం ప్రకారం కలెక్టర్ యొక్క మునుపటి అనుమతి లేకుండా బదిలీ చేయడం నిషేధించబడింది , సవరించిన విధానము ప్రకారం , అప్పగించబడిన భూములు వారసత్వంగా ఉన్నప్పటికీ , అవి బదిలీ చేయబడవని స్పష్టంగా పేర్కొనబడింది.**

**డి)** ప్లాట్ నెం. 338, నుండి పంపిన లేఖలో , పర్వంత్ నగర్ వెర్సెస్ కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ (2008 యస్.సి.సి. ఆన్ లైన్ ఎపి477) హైకోర్టు సమన్వయ ధర్మాసనం నిర్ణయానికి కూడా డివిజన్ బెంచ్ ప్రత్యేకించింది. 1950 నాటి లావోని నిబంధనలలోని రూల్ 9 ప్రకారం మార్కెట్ విలువ సేకరణ ద్వారా అప్పగించబడిన భూమి 1977 చట్టములోని నిబంధనలు ద్వారా దెబ్బతినదని అప్పగించబడిన భూమి అన్యాక్రాంతం కాకుండా నిషేధించబడింది . అప్పీలుదారులు ఆధారపడిన 1950 నాటి లావోని నిబంధనలలోని ఫారం 9 (జి) కింద బయట పెట్టినట్లుగా, ఎటువంటి చర్య లేదా మార్కెట్ విలువ చెల్లింపు లేకుండా గ్రహీతలకు (అసైనీలకు) సంబంధిత భూమిని ఉచితంగా మంజూరు చేసినట్లు ప్రత్యేకంగా గుర్తించబడింది . అందువల్ల ద్విసభ్య ధర్మాసనం , (డివిజన్ బెంచ్),

ఇందులో పేర్కొన్న షరతును సమర్థించింది . కలెక్టర్ అనుమతి లేకుండా బదిలీని నిరోధించిన అసైన్మెంట్.

ఇ) ఎం.ఎ.బక్ష్ కు అనుకూలంగా సాధారణ వ్యవహారాధికారాన్ని (జిపిఎను) గ్రహీతలు (అసైనీలు) అమలు చేశారని , అలాగే ఎం . ఎ. బక్ష్ కు భూమిని చిన్న ప్లాటుగా తదుపరి కొనుగోలు దారులకు అమ్మకపు పత్రాలను అమలు చేసినపుడు 1997 వ చట్టం అమలులో ఉన్నట్లుగా గమనించబడింది. ఇంకా ఎం.ఎ. బక్ష్ కు అనుకూలంగా కొంత మంది కేటాయించిన సాదరణ వ్యవహారాధికారాన్ని (జిపిఎను) రద్దు చేయడం ముఖ్యం కాదని ఎందుకంటే అప్పటికే ఆయన అమలు చేసిన అమ్మకపు పత్రాలు అప్పగింత (అసైన్ మెంటు) ను ఉల్లంఘించాయని అభిప్రాయపడింది.

**25. వ్యధిత అప్పీలు దారులు ఇప్పుడు ఈ కోర్టు సమక్షంలో ఉన్నారు**

**బి. వివాదాంశాలు**

26. వివిధ పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ న్యాయవాదుల వరసక్రమ వాదనలను విన్నాము మరియు రికార్డులో సమర్పించిన పత్రాలను పరిశీలించాము . వారు దాఖలు చేసిన వ్రాతపూర్వకవాదనలను కూడా యథోచితంగా కూడా పరిశిలీంచాము.

27. అప్పీలుదారుల తరపున వాదనలు ప్రారంభిస్తూ సీనియర్ న్యాయవాది శ్రీ జైదీప్ గుప్తా ఈ క్రింది విధంగా వాదించారు మొదట, పూర్వ నిర్ధారిత సిద్దాంతం (రెస్ జుడికాటా) ద్వారా రెండవ ఎస్.సి.ఎన్ నిషేధించబడిందంటూ ముగింపు నిచ్చిన సింగల్ జడ్జి ఉత్తర్వు సరైనదేనని నివేదించారు. మొదటి ఎస్.సి.ఎన్. మరియు రెండవ ఎస్సిన్ రెండింటి మూలం ప్రధానంగా ఒకేలా ఉందని , అనగా సంబంధిత భూమి యొక్కబ అన్యాక్రాంతంపై ప్రతిబంధకానికి సంబంధించి ఉల్లంఘన అని ఆయన వాదించారు. తరువాత, ప్రస్తుత కేసులో చేసినట్లుగా 1317 ఫస్లీ చట్టము సెక్షన్ 54 కింద ఆక్రమించని భూమిని శాశ్వతంగా మంజూరు చేసినప్పుడు లేదా అప్పగించబడిన సందర్భంలో , ఆ చట్టములోని సెక్షన్ 58, ఫలితంగా వచ్చే అనువంశిక హక్కు 'వారసత్వంమైనదిగాను మరియు బదిలీ చేయదగినదిగాను పరిగణించబడుతుంది . అని స్పష్టంగా పేర్కొంది . లేకపోతే , ప్రత్యేక నిబంధన ప్రకారం సంబంధిత భూమి బదిలీపై ఏదైనా పరిమితి వర్తించాలంటే , 1317 ఫస్లీ చట్టము లోని సెక్షన్ 58ఎ కింద ప్రత్యేక సూచన ప్రకటన అనేది నిబంధనలలోనే పేర్కొన్న విధంగా ముందుగా కావలసిన అవసరమైనదని ఆయన వాదించారు. విశ్లేషణ సౌలభ్యం కోసం, 1317 ఫస్లీ చట్టం యొక్క సంబంధిత నిబంధనలు మరల కింద వివరించబడ్డాయి.

"54. ఆక్రమించని భూమిని స్వాధీనం చేసుకునే విధానం:

(1) ఏ వ్యక్తి అయినా ఆక్రమించని భూమిని తీసుకోవాలనుకున్నప్పుడు, అతను భూమిని ఆక్రమించే ముందు తహసీల్దారుకు పిటిషన్ ను సమర్పించి, లిఖితపూర్వకంగా ఆయన అనుమతిని పొందాలి.

(2) అటువంటి పిటిషన్ ను సమర్పించినప్పుడు , తహసీల్దార్, ఈ విషయంలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా, కాలనుగుణంగా, వృత్తి కోసం లిఖితపూర్వక అనుమతి ఇవ్వవచ్చు.

58. అనువంశిక హక్కు వారసత్వమైనది మరియు బదిలీ చేయదగినది భూమిపై అనువంశిక హక్కు వారసత్వమైనదిగాను మరియుబదిలీ చేయదగినదిగాను పరిగణించబడుతుంది

58 ఎ. కొన్ని సందర్భాల్లో ఆక్రమిత భూమిని బదిలీ చేయడానికి కలెక్టర్ మంజూరు తప్పనిసరిః

(1) మునుపటి విభాగంలో ఏది ఉన్నప్పటికీ, ఈ చట్టం విస్తరించిన ప్రాంతంలోని ఏదైనా గ్రామం లేదా భూభాగానికి సంబంధించి ప్రభుత్వం అధికారిక గెజిట్ ద్వారా సూచన ప్రకటన తేదీ తర్వాత ఇచ్చిన సెక్షన్ 54 కింద ఏదైనా భూమిని ఆక్రమించే హక్కు కలెక్టర్ యొక్క ముందస్తు మంజూరు పొందకుండా బదిలీ చేయబడదని తెలియజేయవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలకు వర్తింపజేయబడిన ఈ చట్టము విస్తరించిన ప్రాంతంలోని అటువంటి గ్రామం లేదా ప్రాంతంలోని ఏదైనా భాగం లేదా వ్యక్తి లేదా వ్యక్తుల వర్గం అయినా ఈ నిబంధనలు నుండి మినహాయించబడతారని ప్రభుత్వం తన అభీష్టానుసారం కాలనుగుణంగా అధికారిక గెజిట్ ద్వారా తెలియజేయవచ్చు."

అదేవిధంగా, 1950 నాటి లావోనీ నిబంధనలలో పేర్కొన్న విధంగా 'స్పెషల్ లావోనీ' కి సంబంధించిన సంబంధిత నిబంధనలను కూడా ఈ క్రింది విధంగా సూచించవచ్చు:

"ప్రత్యేక లావోనీ

15. ఎ. పి. సెక్షన్ 58ఏ (తెలంగాణ ప్రాంతం) లాండ్ రెవెన్యూ చట్టము కింద సూచన ప్రకటన చేయబడిన ప్రత్యేక ప్రాంతంలోని భూములు ఈ క్రింది నిబంధనలకు అనుగుణంగా తప్ప అప్పగించబడవు :-

(ఎ) ప్రత్యేక లావోని యొక్క లక్ష్యం ఏమిటంటే, వ్యవసాయ మరియు వెనుక బడిన తరగతులకు చెందిన భూమిలేని వ్యక్తులకు సాధారణ లావోని వేలంపాటలో లేదా ఇతరత్రా భూమిని కొనుగోలు చేయడానికి తగిన వనరులు లేని వారికి కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లో భూమిని అందుబాటులో ఉంచడం ప్రత్యేక లావోని యొక్క లక్ష్యం. అత్యంత అర్హులైన దరఖాస్తుదారుని ఎంపిక గ్రామంలో లేదా కేటాయింపు ప్రొసీడింగులకు కేటాయించిన ప్రదేశంలో తగిన ప్రచారం చేసిన తర్వాత తహసీల్దార్ ద్వారా చేయబడాలి.

(బి) ప్రత్యేక చట్టం ప్రకారం ప్రొసీడింగులు సాధారణంగా సంవత్సరానికి రెండుసార్లు ఏప్రిల్ మరియు సెప్టెంబర్ నెలల్లో జరగవచ్చు మరియు తహసీల్దార్ ఆ ప్రాంతాన్ని సందర్శించే ఇతర సమయాల్లో కూడా జరగవచ్చు.

16. ప్రత్యేక లావోని కోసం ఎంపిక చేయడంలో గ్రామంలో నివసించే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది,అయితే గ్రామంలో లేదా మరెక్కడైన ఏ భూమిలోనైనా పట్టా లేదా షిక్మి (పట్టా) అధికారం లేని లేదా తగినంత భూమి లేని, ఎద్దులు మరియు వ్యవసాయ పనిముట్లను కలిగి ఉన్న వ్యక్తులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇప్పటికే భూములు సాగు చేస్తున్న వ్యక్తులు "అసామీలు" లేదా "బటాయిదార్లకు" ఇతర కార్మికుల కంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

XXXX

19. భూమిని కేటాయించిన వ్యక్తి ఆ భూమిని స్వాధీనం చేసుకున్న మూడు సంవత్సరాలలోపు సాగు చేయడానికి మరియు ఆ తరువాత వాణిజ్య సాగు కోసం భూమిని సిద్ధం చేయాలి.పైన పేర్కొన్న షరతులలో దేనినైనా ఉల్లంఘించినట్లైతే కలెక్టర్ ఆదేశం ద్వారా పట్టాదారు తిరస్కరించబడవచ్చు అయితే, అతను ఉల్లంఘించిన షరతులకు కట్టుబడి ఉండాలని కోరుతూ అతనికి నోటీసు జారీ చేయబడిందని మరియు అతను దానిని అమలు చేసిన తేదీ నుండి మూడు నెలల్లోపు దానిని పాటించడంలో విఫలమైతే షరతులకు విరుద్ధంగా భూములను బదిలీ చేసినట్లైతే , కలెక్టర్ బదిలీదారుని తొలగించవచ్చు."

28. మూడవది, మిస్టర్ గుప్తా, సీనియర్ న్యాయవాది, గుడేపు సాయిలు (గుడెపు సాయులు ఎన్3) కేసులోని ఈ కోర్టు తీర్పు మా దృష్టికి తీసుకువచ్చారు , ఈ కోర్టు ఇప్పటికే అన్యాక్రాంతం సమస్యను నిర్ణయించిందని వివాదాస్పద నిర్ణయం తప్పుగా నిర్ధారించిందని వాదించారు, మేము ఈ విషయాన్ని ఇప్పటికే తిరిగి వెల్లడించాము . పై పేరా 17లో ఈ సవాలు అకాలమని ఈ కోర్టు పేర్కొన్నందున ఈ

నిర్ణయం అర్హతపై కాదని ఆయన తీవ్రంగా వాదించారు మరియు వివాదాన్ని తిరిగి న్యాయస్థానానికి రిమాండ్ చేసిందని ఆయన తీవ్రంగా వాదించారు. నాలుగోది, జి. వి. కె. రామారావు వర్సెస్ బేకెలైట్ హైలం ఎంప్లాయీస్ కో ఆపరేటివ్(1997 SCC ఆన్ లైన్ AP 200, Pera 18) కేసులో హైకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ సంబంధిత భూమి 1950 నాటి లావోని రూల్స్ పరిధిలో ఉన్నదున ఇది అన్యాక్రాంతం చేయదగిన వాటికి సంబంధించి ఎటువంటి షరతును నిర్దేశించలేదని, అందువల్ల ఇది 1977 చట్టంలో పేర్కొన్న ప్రకారం కేటాయించిన భూమి' నిర్వచనం పరిధిలోకి రాదని వాదించారు. మరో మాటలో చెప్పాలంటే, 1977 చట్టం సంబందిత భూమికి వర్తించదని నివేదించారు. ఐదవది, ప్రస్తుత సంధర్భంలో చేసినట్లుగా రెవెన్యూ అధికారులు స్వయంగా పునర్విమర్శ చేసే అధికారాలను ప్రేరేపించడం చట్టవిరుద్ధం, ఎందుకంటే వాటిని సహేతుకమైన సమయంలో అమలు చేయాలని లేకపోతే అది అటువంటి అధికార వినియోగాన్ని అది నిరంతరంగా మారుస్తుందని వెల్లడించారు . ఈ విషయానికి సంబంధించి యస్ సంతానం వర్సెస్ స్టేట్ ఆఫ్ ఏ.పి ( 2006SCC ఆన్ లైన్ A.P.145) కేసులో హైకోర్టు వెలువరించిన మరో తీర్పును ప్రస్తావించారు. పైన ప్రస్తావించిన తీర్పును సవాలు చేస్తూ ధఖలైన ఎస్.ఎల్.పి. నంబరు.16545/2006 లో 19.08.2011 నాటి ఉత్తర్వు ద్వారా ఈ కోర్టు సదరు స్పెషల్ లీవ్ పిటిషన్ ను తిరస్కరించిందన్న విషయాన్ని వెల్లడించారు.

చివరగా, సంబంధిత భూమి 21.04.2006 నాటి హైకోర్టు ఉత్తర్వులలో పేర్కొన్న విధంగాను , అలాగే రికార్డులో దాఖలు చేయబడిన పత్రాలలో పేర్కొన్నబడిన విధంగాను 1953 సంవత్సరం నుండి గ్రహీతల (అసైనీల) అధీనంలో ఉన్నాయని అందువల్ల 1961లో తాత్కాలిక పట్టాలు ఇచ్చినప్పట్టికీ , వర్తించే చట్టాన్ని మరియు ఒప్పగింతను పోల్చి చూసినట్లయితే (లీసాలిస్) 1953 నుండే ఒప్పగించబడిన వారి వద్ద ఉంది.

29. తదుపరి అప్పీలుదారుల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది మిస్టర్ హుజెఫా అహ్మదీ, మిస్టర్ గుప్తా చేసిన వాదనలను పునరుద్ఘాటిస్తూ , ఈ క్రింది అదనపు వాదనలను వినిపించారు – మొదటిది 1317 ఫస్లీ చట్టంలోని సెక్షన్ 58 ఎను వర్తింపజేయడానికి కావలసినవి నెరవేర్చబడలేదు , అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి –

(ఎ) అధికారిక ప్రభుత్వ పత్రిక (గెజెట్) లో సూచన ప్రకటన (నోటిఫికేషన్) ఉండాలి:

(బి) 1317 ఫస్లీ చట్టం పొడిగించబడిన 'ఏదైనా గ్రామం లేదా భూభాగం ' కు సంబంధించి పేర్కొన్న సూచన ప్రకటన ఉండాలి మరియు పెరా (సి) అటువంటి భూమిని కలెక్టర్ అనుమతితో బదిలీ

చేయవచ్చు. అందువల్ల ఏదైనా విధానం ద్వారా అన్యాక్రాంతానికి సంబంధించి ఏదైనా ప్రతిబంధకం వర్తించాలంటే, 58ఎ యొక్క అవసరాలు ఆవశ్యకం కాదని వాదించారు. రెండవది , అన్యాక్రాంతం నిషేధించినట్లు పేర్కొన్న విధానాలు కూడా స్వతంత్రంగా వర్తించవని ఆయన వాదించారు. 8.11.1954 నాటి సర్క్యులర్ (ఇందులో ఇకమీదట '1954 సర్క్యులర్' గా పేర్కొనబడుతుంది) కు సంబంధించి, ఇది గతానుగతికంగా వర్తించదని , ఏ సదర్భంలోనైనా , ఇది 'ఎక్సాలా' (ఒక సంవత్సరం) సాగు కోసం మంజూరు చేసిన భూములకు లేదా 1954 సర్క్యులర్ లోని పేరా 8లో అందించిన విధంగా వేరు చేయబడిన భూములకు సంబంధించి మాత్రమే సెక్షన్ 58 ఎను సూచిస్తుందని నివేదించారు. అది, అందువల్ల 1954 సర్క్యులర్ లోని సంబంధిత విషయాలను తిరిగి పేర్కొనడం సముచితం. అది ఈ కింది విధంగా ఉన్నాయి: –

"…..హరిజనులు, వెనుక బడిన తరగతులు మరియు భూమిలేని పేదలకు అన్యాక్రాంతంకాని ప్రభుత్వ భూముల పట్టా కేటాయింపు మరియు మంజూరుకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలు కాలానుగుణంగా జారీ చేయబడ్డాయి."

XXXX

వివిధ సర్క్యులర్ ల ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులు వాటి సరైన అమలులో గందర గోళాన్ని సృష్టిస్తున్నందున, పైన పేర్కొన్న సర్క్యులర్ ల ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులను పున:పరిశీలించిన తరువాత ఈ క్రింది ఏకీకృత ఉత్తర్వులు జారీ చేయబడతాయి.

XXXX

ఎ. ఎక్సాలా కోసం సాగు అనుమతి ఆధారంగా సాగు కింద ఉన్న భూములు.

1. హరిజనులు , షెడ్యూల్డ్ కులాలు , వెనుక బడిన తరగతులు , పేద భూమిలేని వ్యక్తులచే ఆక్రమించబడినట్లయితే, ఏ.పీ (తెలంగాణ ప్రాంతం) లో ల్యాండ్ రెవెన్యూ చట్టంలోని సెక్షన్ 58 ఎ లో ఉన్న నిబంధనలకు లోబడి పట్టా ఉచితంగా మంజూరు చేయాలి. ఇప్పటికే అక్రమణదారుల యాజమాన్యంలోని భూమితో సహా ఒక కుటుంబం కలిగి ఉన్న విస్తీర్ణం మేర మరియు భూమి దాని కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, వారిని అదనపు ప్రాంతం నుండి తొలగించబడాలి.

8. మేతకు సరిపడే పది శాతం మినహా అన్నీ పోరంపొక్ , గట్ , ఖర్జ్ కట , గైరాన్ భూములు మరియు అటవీ ప్రాంతాల నుండి తొలగించబడిన భూములన్నిటినీ గ్రామాలవారిగా ప్రకటనలు సిద్ధం చేయాలి

మరియు అటువంటి భూములన్నీ మొదట ప్రజా లేదా ప్రభుత్వ ప్రయోజనాల కోసం లేదా వాటిపై అవసరమైన సెంధి , టాడీ లేదా గుల్మొహ్వా చెట్లవంటివాటికి లేదా అటువంటి ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా ఉంచాల్సిన అవసరముంది లేదా కాంచా ఉన్న వాటిపై , ప్రతి సంవత్సరం వేలం వేసే గడ్డి ఉన్న భూములన్నింటినీ ప్రత్యేకంగా ఉంచాలి. 3వ పేరా కింద అక్రమణదారులను తొలగించిన వాటితో సహా మిగిలిన భూములను ప్రత్యేక లావోనీ కింద విశ్వసనీయ వ్యవసాయదారులైన షెడ్యూల్డ్ కులాలు, హరిజనులు, వెనుక బడిన వర్గాలు మరియు భూమిలేని పేద వ్యక్తులకు ఒక్కో కుటుంబానికి ఒక సాగు భూమి చొప్పున ఎ.పి (తెలంగాణ ఏరియా) ల్యాండ్ రెవెన్యూ చట్టంలోని సెక్షన్ 58 ఎలోని నిబంధనలకు లోబడి పట్టా కింద అప్పగించబడాలి. వీలైనంత వరకు ప్రతి కుటుంబానికి పట్టా హక్కు కల్పించాలి, ప్రధానంగా వారు సాగు చేస్తున్న అప్పగించిన (ఆసైన్డ్) భూములు......"

అదే విధంగా , మిస్టర్ అహ్మదీ వాదనలను వినిపిస్తూ ఒప్పగింతలకు (అసైన్మెంట్ లకు) సంబంధించి మిగిలిన అన్ని విధానాలు , అనగా , జి.ఓ. తేదీ 25.07.1958 [ఇందులో ఇకమీదట , '1958 సర్క్యులర్ గా ' పేర్కొనబడుతుంది]. తరువాత జి.ఓ. తేదీ 26.08.1958 [ఇందులో ఇకమీదట, '1958 క్లారిఫికేషన్ గా' పేర్కొనబడుతుంది] ద్వారా స్పష్టం చేయబడి , ఆకర్షించబడదని, ఎందుకంటే అప్పగింత (అసైన్మెంట్) 1953 నాటిది అయినందున , ఈ విధానాలు పునరావృత్తి ప్రభావాన్ని కలిగి ఉండవు మరియు/లేదా ఈ సర్క్యులర్లు సంబంధిత భూమిని మినహాయించాయని అహ్మదీ వాదించారు. సంబంధిత 1958 సర్క్యులర్ లో ఉదహరించిన భాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

"6. అప్పగింత (అసైన్మెంట్) కేటాయింపు నిబంధనలు మరియు షరతులు

( i) భూముల అప్పగింత మార్కెట్ విలువ లేకుండా ఉండాలి.

( ii) అప్పగించబడిన భూమి వారసత్వంగా ఉంటుంది కానీ అన్యాక్రాంతమైనది కాదు;

( iii) అప్పగించబడిన భూములను మూడు సంవత్సరాలలో సాగులోకి తీసుకురావాలి.

(iv) ఇప్పటికే సాగు కిందకు తీసుకువచ్చిన విస్తీర్ణం మేర , ఏదైనా ఉంటే , తప్ప మొదటి మూడు సంవత్సరాల వరకు భూమి పన్ను వసూలు చేయబడదు. అయితే , భూములకు ప్రభుత్వ నీటితో సాగునీరు అందిస్తే నీటి ధర వసూలు చేయబడుతుంది; మరియు

(   v) గ్రహీత (అసైనీ) లేదా అతని కుటుంబ సభ్యులు లేదా అతని కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో అద్దె కార్మికులతో వ్యవసాయం జరగాలి.

XXXX

15. పెండింగులో ఉన్న అప్పగింతలు (అసైన్మెంట్ లు):– ఇప్పుడు ఇక్కడ పెండింగులో ఉన్న లేదా తరువాత సంభవించే అన్ని అప్పగింతల (అసైన్మెంట్) ప్రొసీడింగులు ఈ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించబడతాయి."

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

అదేవిధంగా, 1958 వివరణలోని సంబంధిత భాగం ఈ క్రింది విధంగా ఉంది:–

"7. పెండింగు కేసులు:

(ఎ) పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం 1954 నవంబర్ 8వ తేదీన జారీ చేసిన సర్క్యులర్ నంబరు. 14, మరియు దాని వివరణలో జారీ చేయబడిన ఇతర సర్క్యులర్లు వర్తించే భూములను ఆ సర్క్యులర్లు ప్రకారం వర్తింపజేయాలి, కాని జి.ఓ.నంబరు 1406, రెవెన్యూ తేదీ జూలై 25.1958:

అయితే అటువంటి అన్ని సందర్భాలలో అప్పగించవలసిన భూమి యొక్క పరిధి ఇప్పటికే ఆమోదించిన భూమితో సహా 6 ఎకరాల పొడి లేదా రెండున్నర ఎకరాల తడి భూమి పరిమితులను మించరాదు."

(బి) సర్క్యులర్ నెం.14 ప్రకారం యజమానులకు పట్టా హక్కు ఇవ్వబడిన సందర్భాలు మరియు దాని వివరణతో జారీ చేయబడిన ఇతర సర్క్యులర్లు మరియు ప్రభుత్వ రికార్డులలో నిదర్శన ఉన్న కేసులు , పట్టా మంజూరు కోసం ఆక్రమణదారు సమర్పించిన దరఖాస్తు లేదా భూములను స్వాధీనం చేసుకోవడాన్ని పెండింగులో ఉన్న కేసులుగా పరిగణించకూడదు , కానీ సర్క్యులర్ నెం.14 మరియు దాని వివరణలో జారీ చేయబడిన ఇతర సర్క్యులర్ల ప్రకారం నిర్ణయించాలి."

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

అందువల్ల , అన్యాక్రాంతం మరియు సాగుకు సంబంధించి జంట షరతులను ప్రవేశపెట్టిన 1958 సర్క్యులర్ యొక్క నిబంధనలు 1958 వివరణ కారణంగా సంబంధిత భూమికి వర్తించవని

నివేదించబడింది, ఇది సంబంధిత భూమిని ఉద్దేశపూర్వకంగా 1954 చట్టం పరిధిలోకి తీసుకువచ్చింది.

30. మూడవదిగా, 1977 చట్టంలోని సెక్షన్–4, 1977 చట్టంలోని సెక్షన్ 3ను ఉల్లంఘించినట్లయితే, ఈ కేసులో రెవెన్యూ అధికారులు ఆదేశించిన విధంగా తిరిగి ప్రారంభించడానికి బదులుగా భూమిని తిరిగి అప్పగించడానికి వీలు కల్పించిందని అహ్మదీ వాదించారు. నాల్గవది, రెండవ ఎస్.సి.ఎన్ ద్వారా స్వయంగా పునర్విచారణాధికారాలను అనుమతించబడవని , ఎందుకంటే అమ్మకపు పత్రాలు 1992 నాటివి కాగా, రెండవ ఎస్.సి.ఎన్ 2006 నాటిది , ఇది మిస్టర్ గుప్తా వాదించిన తాత్కాలిక అంశాలను ఉల్లంఘించేదిగా ఉందని, మరియు, అందువల్ల, ఈ చర్య ప్రత్యక్షంగా చట్టవిరుద్ధమని నివేదించారు.

31. సీనియర్ న్యాయవాది మిష్టర్ నిరంజన్ రెడ్డి , న్యాయవాది మిష్టర్ కృష్ణ దేవ్ జాగర్లమూడి కూడా అప్పీలుదారుల తరపున హాజరయ్యారు. పైన పేర్కొన్న వాదనలకు తన మద్దతును అందిస్తూ , ఆయిన ఈ క్రింది విధంగా నివేదించారు మొదటగా , అప్పగించిన 30 సంవత్సరాల తరువాత సరైన వ్యవస్థాపక పరిపాలన విధానాన్ని వర్తింపజేయడంపై రాష్ట్రం ఆందోళన చెందదని పేర్కొన్న 21.04.2006 నాటి హైకోర్టు ఉత్తర్వుల దృష్ట్యా సంబంధిత భూమిపై వర్తించే చట్టం సమస్యను ఇకపై తెరవలేము. ఆయిన ప్రకారం , 1950 నాటి లావోని నియమాలు సంబంధిత భూమిపై వర్తించేలా నిర్వహించబడ్డాయి. దీనికి మద్దతుగా , 23.09.1992 నాటి తన మెమో ద్వారా మండల రెవెన్యూ అధికారి వెలిబుచ్చిన వివరణను కూడా ఆయిన ప్రస్తావించారు. రెండవది వాస్తవానికి అప్పగించబడిన 142 ఎకరాల 39 గుంటల విస్తీరంగల భూమిలో మొత్తం అమ్మకపు పత్రాల ద్వారా కేవలం 10 ఎకరాల భూమి మాత్రమే విక్రయించబడిందని సూచించడానికి ఎం.ఎం.బక్ష్ మొత్తం మీద అమలు పరిచిన అమ్మకపు పత్రాలను పరిశీలించడానికి ఆయిన చాలా శ్రమించారు. మరో మాటలో చెప్పాలంటే, 1997 చట్టంలోని నిబంధనల ఉల్లంఘన ఈ ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయబడింది మరియు మొత్తం సంబంధిత భూమి విషయంలో పునరారంభ ఉత్తర్వు ఆమోదించబడలేదు. చివరగా , సంబంధిత భూమిని తిరిగి పొందినప్పటికీ ఎల్.ఏ.ఓ కం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ , చేవెళ డివిజన్ వెర్సెస్ మేకల పాండు (2004 ఎస్.సి.సి ఆన్.లైన్ ఎపి 217) కేసులో హైకోర్టులోని ఏడుగురు జడ్జీల ధర్మాసనం వెలువరించిన తీర్పును రాజ్యాంగంలోని అధికరణం 300ఎ కింద పక్రమంగా రక్షించబడిన అస్థిహక్కుతో పాటుగా కలిపి చదివినట్లుయితే అప్పీలుదారులు నష్టపరిహారం పొందేందుకు అర్హులని ఆయిన వాదించారు.

32. అప్పీలుదారులకు పరిపూర్తి సీనియర్ న్యాయవాది మిష్టర్ కుమార్ ఈ క్రింది వాదనలను ప్రస్తావించారు ముందుగా అభియోగంలో చేర్చబడిన ప్రతివాది దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్లో అనగా గ్రేహౌండ్స్ వారు 2003 లోనే సంబంధిత భూమిని స్వాధీనం చేసుకున్నారని ఒక అభ్యర్ధన తీసుకోబడింది. ఇదే జరిగితే, 2006 లో రెండవ ఎస్.సి.ఎన్. ను జారీ చేయాల్సిన అవసరం మరియు వారు ఈ విరుద్ధమైన వైఖరిని తీసుకోవలసిన అవసరం ఎక్కడ ఉంది ? సాధారణ వ్యవహారధి హక్కుదారు (జిపిఏ హోల్డర్ గా) ఎం.ఎ.బక్ష్ నమోదు చేసిన అన్ని విక్రయ పత్రాలలో , అప్పీలుదారులకు విషయం తెలియదని లేదా సంబంధిత భూమి అమ్మకంలో చురుకుగా పాల్గొనలేదని చూపించే విక్రేతగా పేర్కొన్నారని ఆయిన వాదించారు.

33. చివరగా అప్పీలుదారుల తరపున హాజరైన న్యాయవాది శ్రీ త్రిపురారి రే , ఈ దశలో మొదటి సారిగా యశ్వంత్ దియో రాక్ దేశ్ ముఖ్ వెర్సెస్ వాల్ చంద్ రాం చంద్ కొఠారీ (1950 ఎస్.సి.సి 766) కేసులోని ఈ కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ , 1950 నాటి లావోని నిబంధనలు రెండు తరగతుల మధ్య కృత్రిమ వర్గీకరణను సృష్టించాయని ఆయన వాదించారు – అవి వేలం ప్రక్రియ ద్వారా ఈ నిబంధనలలోని రూల్ 2 నుండి 14 కింద క్రమమైన పట్టా మంజూరు చేయబడిన వారు మరియు 1950 నాటి లావోని నిబంధనలలోని రూల్ 15 నుండి 24 కింద ప్రత్యేక పట్టా మంజూరు చేయబడిన భూమిలేని లేదా పెద ప్రజలు , భూమిని సాగు చేయడానికి కేటాయించిన వ్యక్తి యొక్క పరాయీకరణ మరియు బాధ్యతపై పరిమితితో. ఇది 'వర్గ చట్టం' అని, ఇది రాజ్యాంగంలోని అధికరణం 14 ప్రకారం గ్రహీతల (ఆసైనీలు) పట్ల వివక్ష చూపుతుందని , వారి ప్రాథమికా హక్కులను ఉల్లంఘిస్తుందని ఆయన వాదించారు.

34. అప్పీలుదారుల తరుపున చేసిన ఉమ్మడి సమర్పణలను నిరాకరిస్తూ, ప్రతివాది గ్రేహౌండ్స్ తరఫున సీనియర్ న్యాయవాది అయిన మిస్టర్ కె.కె.వేణుగోపాల్ ఈ క్రింది వాదనలను ప్రస్తావించారు – ముందస్తుగా, తాత్కాలిక పట్టాలు తాత్కాలిక లైసెన్స్ రూపంలో కేటాయించిన వారికి పరిమిత అనువంశిక హక్కును మాత్రమే మంజూరు చేశాయని , ఇది శాశ్వత నియామకం కాదు. రెండవది , తాము భూమిని సాగు చేస్తున్నామని అప్పీలుదారుల వాదన సబంధిత భూమిని స్వాధీనం చేసుకోవడానికి కూడా వారు ఎన్నడూ ఆసక్తి చూపలేదు కాబట్టి ఇది నిరాధారమైనది. ఈ విషయంలో , 2003 మరియు 2007 సంవత్సరాల్లో రెవెన్యూ అధికారులు నిర్వహించిన పంచనామాను ఆయన ప్రస్తావిస్తూ, ఇందులో విషయ భూమిలో సాగు జరగడం లేదని పేర్కొన్నారు మూడవదిగా , 1950 నాటి లావోని నిబంధనల ప్రకారం రెగ్యులర్ ఒప్పగింత (అసైన్మెంట్) కింద , వేలం యంత్రాంగం

ఉందని, ఈ ప్రక్రియ ద్వారా మాత్రమే అప్పగించబడిన (అసైన్డ్) భూమికి సబంధించి అన్యాక్రాంత హక్కును మంజూరు చేయవచ్చని ఆయన వాదించారు. ఈ విషయంలో , ఆయన ఫారం 9(జి) ను ప్రస్తావిస్తూ దీని కింద గ్రహీతలకు (అసైన్ లకు) సబంధిత భూమి మంజూరు చేయబడింది మరియు వేలం యంత్రాంగాన్ని సూచించే సంబంధిత భాగాన్ని మా దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత భూమి మంజూరు అనేది ప్రత్యేక రుణం కింద ఉందని, ఇందులో అన్యాక్రాంతం చెల్లుబాటు కాని షరతు కూడా ఉందని ఆయన నివేదించారు. నాల్గవది, స్వాధీనం యొక్క నిర్ధారణ, అలాగే అప్పగింత (అసైన్మెంట్) కు సంబంధించి వర్తించే నియమాలు 1953 నాటివిగా ఉండాలన్న అప్పీలుదారుల వాదన పూర్తిగా సమర్ధనీయం కాదని ఆయన విన్నవించారు. విద్యావంతులైన సీనియర్ న్యాయవాది అప్పగింత (అసైన్మెంట్) 21.10.1961 తేదీన మాత్రమే జరిగిందని , అనగా తాత్కాలిక పట్టాలు మంజూరు చేయబడినప్పుడని సూచించడానికి రికార్డులో ఉన్న పత్రాల వైపు మా దృష్టిని మళ్లించారు. అన్ని ఇతర పత్రాలు సంబంధిత భూమి మంజూరు గురించి మరియు ఎలాంటి ఒప్పగింత (అసైన్మెంట్) కేటాయింపు జరగడానికి మందు పెండింగులో ఉన్న ప్రక్రియ గురించి మాత్రమే చర్చించాయని ఆయన పేర్కొన్నారు. ఐదవది , 1997 చట్టం యొక్క పరిమిత ఉల్లంఘనకు సంబంధించి శ్రీ రెడ్డి వాదించిన వాదన వాస్తవంగా తప్పు అని , ఎందుకంటే ఇది ఎమ్.ఎ.బక్ష్ కు అనుకూలంగా అమలు చేయబడిన సాధారణ వ్యవహారాధికారంలో (జిపిఏలో) ఉపయోగించిన భాష దృష్ట్యా , ఈ సాధారణ వ్యవహారాధికారం (జిపిఏ) మొత్తం సంబంధిత భూమికి సంబంధించి ఉందని స్పష్టంగా పేర్కొంది. చివరగా, సంబంధిత భూమి ప్రజా ప్రయోజనం కోసం పున: ప్రారంభిచబడిందని ఈ ప్రాంతంలో నక్సలైట్ల ఉద్యమాన్ని అణచివేయడంలో కీలక పాత్ర పోషించిన ఎలైట్ కమాండో ఫోర్స్ శిక్షణ కోసమని ఆయన వాదించారు. భూ మాఫియాతో పాటు భూ సేకరణ పై దృష్టి సారించిన అవినీతిపరులైన రెవెన్యూ అధికారులతో కూడా గ్రహీతలు (అసైనీలు) సన్నిహితంగా మెలిగారని ఆయన వాదించారు.

35. ప్రతివాది – తెలంగాణ రాష్ట్రం తరపున సీనియర్ న్యాయవాది శ్రీ సి.ఎస్.వైద్యనాథాన్ , మిస్టర్ వేణుగోపాల్ వాదనలను సమర్ధిస్తూ వాటిని పరిపూర్తి చేయడానికి ఈ క్రింది అదనపు అంశాలను వివరించారు – మొదటిది 21.04.2006 నాటి హైకోర్టు ఉత్తర్వు కేవలం అప్పగింత (అసైన్మెంట్) లోని అక్రమాలకు సంబంధించిన అభ్యంతరాన్ని లేవనెత్తే అంశాన్ని మాత్రమే చర్చిస్తుంది మరియు వర్తించే చట్టం యొక్క అంశాన్ని విడిగా (పర్సే) నిర్ణయించదు. మరో రకంగా చెప్పాలంటే, సంబంధిత భూమి సరియైనదికాని చట్టం క్రింది అప్పగించబడిన కారణంతో ముప్పై సంవత్సరాల తరువాత భూమిని పున: ప్రారంభించకుండా ఇది ప్రభుత్వాన్ని నిరోధిస్తుంది, అయితే ఒప్పగింత (అసైన్మెంట్) పై

వర్తించే షరతులను నియంత్రుచబడే చట్టపరమైన పాలనను ఇది ఎక్కడా పరిష్కరించలేదు. పూర్వ నిర్ధారణ సిద్ధాంతం (రెస్ జుడికాటా) లేదా సంభావిత పుర్వ నిర్ధారిత సిద్ధాంతం (కన్స్ట్రక్టివ్ రెస్ జుడికాటా) రెండవ ఎస్.పి.ఎన్ మరియు పర్యవసానంగా జరిగే చర్యలను నిరోధించదని ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) యొక్క ఆక్షేపిత తీర్పులో అప్పగించబడిన కారణాన్ని ఆయన సమర్ధించారు. రెండవది , సంబంధిత భూమి అప్పగింత (అసైన్మెంట్) కేటాయింపు ఇప్పటికీ అన్యాక్రాంతం చెల్లుబాటుకాని రెండు షరతులతో బాటు గ్రహీతల (అసైన్ దారుల) చే సాగు చేయవలసిన బాధ్యత ద్వారా నిర్వహించబడుతుందని ఆయన వాదించారు.

36. మిస్టర్ వేణుగోపాల్ మరియు మిస్టర్ వైద్యనాథన్ ఇరువురు తీసుకున్న వైఖరిని పునరుద్ఘాటిస్తూ తెలంగాణ రాష్ట్రం తరపు సీనియర్ న్యాయవాది మిస్టర్ వి.గిరి వాదనలను ముగించారు. ఆయన వాదనలను గమనించడానికి ముందు , గ్రహీతలకు (అసైనీలకు) అనుకూలంగా తాత్కాలిక అనివంశిక హక్కు మాత్రమే సృష్టించబడిందన్న మిస్టర్ వేణుగోపాల్ వాదనకు సంబంధించి శ్రీ గిరి విరుద్ధమైన వైఖరిని తీసుకున్నారని గమనించడం సముచితం, 1961 లో జారీ చేసిన పట్టాలు కేవలం ఒప్పగింత (అసైన్మెంట్) కు సంబంధించినవి మాత్రమేనని మిస్టర్ గిరి సముచితంగా అంగీకరించారు. ఆ తరువాత , ఆయన వాదనలను కొనసాగిస్తూ ముందుగా పైన పేర్కొన్న విధంగా గ్రహీతలకు (అసైనీలకు) అన్యాక్రాంతం నిషేధించిన 25.07.1958 నాటి జి.ఓ. అలాగే జి.ఓ.1122 ద్వారా సంబంధిత భూమి నిర్వహించబడుతుందని ఆయన నివేదించారు. కాకపోతే , ఈ ఒప్పగింత (అసైన్మెంట్) ప్రత్యేక లావోనీ తరహాలో ఉందని , కలెక్టర్ అనుమతి లేకుండా అమ్మకానికి ప్రతిబంధకమని అలాగే భూమిని సాగు చేయాలనే షరతు విధించబడిందని ఆయన నివేదించారు. ఈ రెండు షరతులు ఫారం 9 (జి) కింద జారీ చేసిన తాత్కాలిక పట్టాలలో చేర్చబడ్డాయి , ఇది ప్రత్యేక లావోనీకి వర్తించే విధంగా రూల్ 19 ని కూడా పునరుత్పత్తి చేసింది. వర్తించే శాసనం మారినప్పటికీ , భూమిలేని వ్యక్తులకు అప్పగింతలు (అసైన్మెంట్) మంజూరు చేయబడిన విధానం (ఫార్మాట్), అనగా ఫారం 9 (జి) అలాగే ఉందని ఆయన నివేదించారు మరో మాటలో చెప్పాలంటే , ప్రస్తుత కేసులో అప్పగించిన తాత్కాలిక పట్టాలు 1950 నాటి లావోని నిబంధనల ప్రకారం జారీ చేయబడిందని తప్పుగా పేర్కొన్నప్పటికీ , పట్టాలు వాస్తవానికి సవరించబడిన చట్టపరమైన నిబంధనల ద్వారా నిర్వహించబడుతున్నాయని ఆయన వాదించారు. రెండవది , 1977 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన అన్యాక్రాంతం పై నిషేధం అమలులో ఉందని , ధర్మారెడ్డి వెర్సెస్ సబ్ కలెక్టర్ , బోధన్ (1986 యస్.సి.సి. ఆన్ లైన్ ఏ.పీ 141) కేసులో హైకోర్టు లోని విస్తృత ధర్మాసనం (ఫుల్ బెంచ్) తీర్పులో

సమర్ధించబడిందని ఆయన వాదించారు. చివరగా , భూ మాఫియాల ప్రమేయానికి సంబంధించి మిస్టర్ వేణుగోపాల్ వాదనలను ఆధారంగా కొంతమంది అప్పీలుదారులకు మరియు ఒక ప్రైవేట్ రియల్ ఎస్టేట్ కంపెనీ మధ్య సంబంధిత భూమి అమ్మకం కోసం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని ఆయన ప్రస్తావించారు మరియు కొంతమంది అప్పీలుదారులతో సహ నిందితులకు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారులు దీని తరపున మొదటి దర్యాప్తు నివేదికను కూడా దాఖలు చేసినట్లు వెల్లడించారు.

37. తిరస్కరణ సమయంలో , అప్పీలుదారుల తరపున సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ 1317 ఫస్లీ చట్టం సెక్షన్ 58 ఎకు సంబంధించి చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. తాత్కాలిక పట్టాలలో కలెక్టర్ అనుమతి అవసరమని పేర్కొన్నప్పటికీ 1317 ఫస్లీ చట్టం సెక్షన్ 58ఎ నుండి స్వతంత్రంగా భూమి బదిలీ చేయడంపై పరిమితి ఉన్నప్పటికీ, 1977 చట్టంలోని నిబంధనలను అమలు చేయడానికి అవసరమైన పర్యవసానం నిషేధిత పాలనకు బదులుగా అటువంటి పరిమితితో కూడిన పాలనను సూచిస్తుందని ఆయన నివేదించారు. సంబంధిత భూమి అనేది 1977 చట్టంలో నిర్వహించబడిన విధంగా అన్యాక్రాంతమైన (అసైన్డ్ ల్యాండ్) భూమి అనే పదం పరిధిలోకి రాదని ఆయన తీవ్రంగా పునరుద్ఘాటించారు.

C. విశ్లేషణ

38. పార్టీలు ప్రస్తావించిన ప్రత్యర్ధి వాదనలను విశ్లేషించే ముందు , మన పరిశీలనకు ఉత్పన్నమయ్యే వివాదాంశాలను స్థూలంగా వివరించడం సముచితం:-

(ఎ) రెండవ ఎస్ సి ఎన్ నుండి వెలువడే ప్రొసీడింగులు పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడీకాటా) లేదా సంభావిత పూర్వ నిర్ధారిత సిద్ధాంతం రెస్ జుడీకాటా సిద్ధాంతం నిరోధించబడిందా?

(బి) రెండవ ఎస్ సి ఎన్ జారీ చేసేటప్పుడు స్వబుద్ధితో (సుమోటో) పునర్విమర్శక అధికారాలు ఉపయోగించడం చట్టవిరుద్ధమా?

(సి) సంబంధిత భూమి అప్పగింత (అసైన్మెంట్) ను నియంత్రించే చట్టం ఏంటి మరియు అన్యాక్రాంతనికి సంబంధించి ఏదైనా ప్రతిబంధకము ఉందా?

(డి) సుబ్జెక్ట్ ల్యాండ్ అప్పగింత (అసైన్మెంట్) అనేది 1977 చట్టం పరిధిలోకి వస్తుందా?

(ఇ) వివాదాంశం నంబరు (డి) కి అనుకూలంగా సమాధానం ఇస్తే , సాధారణ వ్యవహారాధికార హక్కుదారు (జిపిఎ హోల్డరు) గా ఎం.ఎ.బక్ష్ అమలు చేసిన విక్రయదస్తావేజుల నేపథ్యంలో సంబంధిత భూమి మొత్తం లేదా దానిలో కొంత భాగం మాత్రమే 1997 చట్టాన్ని ఉల్లంఘించినట్లు పరిగణించబడుతుందా?

(ఎఫ్) 27.01.2007 నాటి పునరారంభ ఉత్తర్వు కారణంగా అప్పీలుదారులకు ఏదైనా పరిహారం పొందేందుకు అర్హత ఉందా?

సి.1. పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) యొక్క దరఖాస్తు

39. ప్రారంభంలో , రెండవ ఎన్ సి ఎన్ సాగుకు సంబంధించిన అప్పగింత (అసైన్మెంట్) షరతు ఉల్లంఘన గురించి పేర్కొనలేదు కాబట్టి , దాని పై తీర్పు ఇవ్వడం లేదా వ్యాఖ్యానించడం సముచితం కాదని మేము స్పష్టీకరించదలచుకున్నాము. అన్యాక్రాంతం ఆరోపణ మరియు దాని చట్టపరమైన పర్యవసానాల ఆరోపణపై ఆధారపడిన పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) విషయాని కొస్తే ఆరోపిత తీర్పులో ఉన్న కరణాన్ని తిరిగి పేర్కొనడం సందర్భోచితం అది ఈ కింది విధంగా ఉంది:-

“17. ఈ న్యాయస్థానం యొక్క పరిగణించదగిన అభిప్రాయంలో , W.P.No. 13165/2003 యొక్క <ID1 మరియు 23639/2003 లోని వివాదాంశాలు మరియు ప్రస్తుత రిట్ పిటిషన్లోని ప్రొసీడింగులు భిన్నమైనవి. W.P.No.13165 మరియు W.P.No.3639/2003 లో , ప్రతివాదులు / గ్రహీతల (అసైనీల) ను అనుకూలంగా జారీ చేసిన ఒప్పగింత (అసైన్మెంట్) ఉత్తర్వుల చట్టబద్ధతకు సంబంధించిన వివాదాంశాలు ప్రస్తావించబడ్డాయి. మరియు భూములను బదిలీ చేయడానికి ఎం.ఎ.బక్ష్ కు అనుకూలంగా సాధారణ వ్యవహారాధికారం (జిపిఎ) అమలు చేయడం మరియు తత్ఫలితంగా అప్పగింత (అసైన్మెంట్) ఆదేశాలను ఉల్లంఘించడం పైన పేర్కొన్న కేసులలో ప్రొసీడింగులు ల్యాండ్ రెవెన్యూ చట్టం 1317ఎఫ్ లోని సెక్షన్ 166-బి కింద స్వయంగా (సుమోటోగా) పున:సమీక్ష చేయబడ్డాయి మరియు ఒప్పగింత (అసైన్మెంట్) ఉత్తర్వుల చట్టబద్ధతను నలభై సంవత్సరాల తరువాత పరిశీలించాల్సిన అవసరం లేదని మరియు సాధారణ వ్యవహారాధికార హక్కుదారు (జిపిఏ హోల్డర్) సజీవంగా లేనందున సాధారణ వ్యవహారాధికారం (జిపిఎ) అమలుకు సంబంధించిన చర్యకు కారణం లేదని హైకోర్టు సమాధానం ఇచ్చించి. దీనికి విరుద్ధంగా, ప్రస్తుత రిట్ పిటిషన్ లో ఉన్న వివాదాంశం మండల్ రెవెన్యూ ఆఫీసర్ W.P.No.3634/2007లో జారీ చేసిన ప్రొసీడింగులకు సంబంధించినది , సాధారణ

వ్యవహారాధికార హక్కుదారు (జిపిఎ హోల్డర్) అనేకమంది వ్యక్తులకు అనుకూలంగా అమ్మకపు పత్రాలను అమలు చేయడానికి సంబంధించినది మరియు చట్టం నంబరు 9/1997 ప్రకారం తీసుకొనబడిన చర్యకు సంబంధించబడినది. అప్పగించబడిన భూములకు సంబంధించి 71 అమ్మకపు పత్రాలు అమలు చేయబడ్డాయి.

XXXX

18. అంటే దారి అర్థం అప్పగించబడిన భూములకు సంబంధించి , చట్టంలో అనుమతించని అమ్మకపు పత్రాలు అమలు చేయబడ్డాయి. పైన పేర్కొన్న వివాదాంశం ఎన్నడూ మునుపటి వ్యాజ్యానికి సంబంధించిన అంశం కాదు , అందువల్ల , ఏ విధమైన అవగాహన లేకుండా , 27.01.2007 నాటి ప్రొసీడింగులు పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) ద్వారా దెబ్బతింటాయని సింగిల్ జడ్జి నిర్ధారించగలిగేవారు."

40. హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) పేర్కొన్న వాదసరణీ రెండవ ఎస్ సి ఎన్ లో చర్యకు కారణం మొదటి ఎస్ సి ఎన్ నుండి భిన్నంగా ఉందనే ఉద్దేశంలో ఏర్పరచబడింది. దీనికి ప్రతిస్పందనగా, మొదటి ఎస్ సి ఎల్ లో నిర్వహించిన ప్రొసీడింగులను కొనసాగించడానికి ఆమోదించిన 10.05.2003 నాటి పునరారంభ ఉత్తర్వును అప్పీలుదారులు విస్తృతంగా ప్రస్తావించారు, ఇది ఎం.ఎ . బక్ష్ అమలు చేసిన అమ్మకపు పత్రాల సమస్యను అలాగే 1977 చట్టం ఉల్లంఘనను క్రియాశీలంగా పరిశీలించిందని పేర్కొన్నారు. మొదటి ఎస్ సి ఎన్ ను హైకోర్టు 21.04.2006 తేదీ ఉత్తర్వు ద్వారా పక్కన పెట్టినందున , 10.05.2003 నాటి పునరారంభ ఉత్తర్వులోని పరిశీలనలు 21.04.2006 నాటి హైకోర్టు ఉత్తర్వు నిర్ణయాలతో సమర్ధవంతంగా విలీనం అవుతాయని , అందువల్ల ఒకే విధమైన ఉల్లంఘనలను ఆరోపిస్తున్న రెండవ ఎస్ సి ఎన్ ను పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) ద్వారా నిరోధించబడాలని అభ్యర్ధించారు.

41. అయినప్పటికిని , మొదటి ఎస్ సి ఎన్ కేసు పూర్వపరాల ఆధారంగా (మెరిట్స్) 10.05.2003 నాటి పునరారంభ ఉత్తర్వులో వ్యవహరించేబదులుగా , అధికార పరిధి లేకుండా జారీ చేయబడిందని మరియు దానిని పక్కన పెట్టిందన్న నిర్ణయంలో హైకోర్టు 21.04.2006 నాటి ఉత్తర్వులో గట్టిగా పేర్కొన్న కచ్చితమైన కారణంగా మేము ఈ ఆలోచనా విధానంతో ఏకీభవించలేకపోతున్నాము. ఫలితంగా, 10.05.2003 నాటి పునరారంభ ఉత్తర్వు చెల్లనిదిగా పరిగణించబడింది. అందువల్ల ఎ. జితేంద్రనాథ్ వర్సెస్ జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి [(2006) 10 ఎస్ సి సి 96]

కేసులో ఈ కోర్టు వివరించిన పరిష్కరించబడిన చట్టం దృష్ట్యా పూర్వనిర్ధారిత సిద్ధాంతం వర్తించదు , ఎందుకంటే ఒక ఆర్డర్ అనేది చెల్లనిది కావడంతో చట్టం దృష్టిలో ఎప్పుడు ఉనికిలో లేదు.

42. ఎం.ఎ. బక్ష్ మరణంతో జిపిఎ వ్యర్థంగా మార్చడం గురించిన విషయానికి సంబంధించి 21.04.2006 నాటి హైకోర్టు ఉత్తర్వులో కనుగొన్న అంశానికి వస్తే , రెండవ ఎస్ సి ఎన్ లో ఆరోపించబడిన మరియు ఆరోపిత ఉత్తర్వులో పేర్కొన్న ఉల్లంఘనల నుండి ఇది భౌతికంగా భిన్నమైనదని గమనించవచ్చు. నిశితంగా పరిశీలించనప్పుడు , ఎం.ఎ.బక్ష్ కు అనుకూలంగా అమలు చేయబడిన సాధారణ వ్యవహారదీకారానికి (జిపిఎ) సంబంధించి పైన పేర్కొన్న పరిశీలన ప్రాథమిక నిర్ణయం కాదని , కేవలం యాదృచ్ఛిక నిర్ణయం మాత్రమేనని మేము స్పష్టీకరించవచ్చు. ఈ సందర్భంలో పవన్ కుమార్ గుప్తా వర్సెస్ రోచిరామ్ నాగిడియే [(1999) 4 ఎస్ సీ సి సి 243] కేసులో ఈ కోర్టు వెలువరించిన తీర్పును పేర్కొనడం సముచితం, ఆ పరిశీలన ఈ విధంగా ఉంది: –

"16. వ్యవహారస్మృతి (సివిల్ ప్రొసీజర్ కోడ్) లోని సెక్షన్ 11లో చేర్చబడిన పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రేస్ జుడికాటా) , "ఒకే పార్టీల మధ్య మునుపటి దావాలో ప్రత్యక్షంగా మరియు గణనీయంగా సమస్యగా ఉన్న ", మరియు ఆ కోర్టు విచారణ చేసి , చివరకు నిర్ణయించిన సమస్యను కోర్టు విచారించడాన్ని నిషేధిస్తుంది. ఇది ఒక సమస్యపై నిర్ణయం , మరియు అటువంటి నిర్ణయానికి చేరుకోవడానికి ఏదైనా యాదృచ్ఛిక విషయం పై కేవలం కనుగొనడం కాదు , ఇది పూర్వ నిర్ధారిత సిద్ధాంతంగా (రెస్ జుడికాటాగా) పనిచేస్తుంది."

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

43. ఇప్పటికీ ఇది ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన సామాన్య న్యాయ ధర్మశాస్త్ర సూత్రం , ఇది ప్రాథమికమైన నిర్ణయాలు మాత్రమే పూర్వ నిర్ధారిత సిద్ధాంతాన్ని (రెస్ జుడికాటా) వర్తింపజేయడానికి దారితీస్తాయి. [జస్టిస్ కెఆర్ హ్యాండ్లీ , స్పెన్సర్ బోవర్ టర్నర్ అండ్ హ్యాండ్లీ డాక్టర్ ఆఫ్ రెస్ జుడికాటా (థర్డ్ ఎడిషన్, లెక్స్ స్ నెట్టిస్ బతర్వేర్ట్స్ 1996 పేజీలు 103 – 107)] న్యాయస్థానం ఒక వివాదాన్ని నిర్ణయించలేని మరియు కేసు పూర్వాపరాల పై (మెరిట్స్) ఒక సమస్యపై ఖచ్చితమైన ముగింపు యొక్క వాద సరణిలో కీలక ఆధారాన్ని ఏర్పరుచుకునే ఆ పరిశోధనలు మాత్రమే తదుపరి ప్రొసీడింగులలో ఒకే రకమైన పార్టీల మధ్య పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటాను) కలిగి ఉంటాయి. ఏదేమైనా , తుది నిర్ణయానికి వచ్చే ప్రక్రియలో , కోర్టు పునాది లేని ఏవైనా యాదృచ్ఛిక , అనుబంధ లేదా అనవసరమైన పరిశీలనలు చేస్తే తప్ప అది భవిష్యత్తులో కొర్టును కట్టడి చేయజాలదు.

44. సజ్జదనాషిన్ సయ్యద్ మహ్మద్ బి.ఈ. ఎడిటర్ వెర్సెస్ ముసదాదాభాయ్ ఉమ్మర్ [(2000) 3 ఎస్ సి సి 35 0] కేసులో ప్రాథమిక నిర్ణయానికి సంబంధించిన సూత్రాన్ని ఈ కోర్టు ఈ కింది పేరాలో స్పష్టంగా చర్చించింది.

"16. స్పెన్సర్ బోవర్ మరియు టర్నర్ ఆన్ ది డాక్ట్రిన్ రెస్ జుడికాటా (2 వ ఎడిషన్, 1969, పేజీ 181) ఆంగ్ల మరియు ఆస్ట్రేలియాస్ అనుభవాన్ని సూచిస్తుంది మరియు బ్లెయిర్ వెర్సెస్ కర్రన్ [(1939) 62 CLR 464, 553 (Aus HC)] CLR పేజీ 553లో ఆస్ట్రేలియన్ హైకోర్టు న్యాయమూర్తి డిక్సన్ జె.ను ఈ కింది విధంగా చెప్పటానికి ఉదహరించారు:

"ఈ భావనల వాస్తవ వినియోగంలో ఇబ్బంది ఏమిటంటే , తీర్పుపై ముందస్తు నిర్ణయానికి ప్రాథమికమైన లేదా ప్రధానమైన విషయాలను గుర్తించడం , లేదా దానిలో తప్పనిసరిగా దాని శాసనిక సమర్ధనం లేదా స్థాపనలో పాల్గొనడం, వాస్తవానికి ప్రస్తావించిన మరియు నిర్ణయించబడిన విషయాల నుండి విభజించడం కేసు పరిస్థితులను నిర్ణయించే పరిగణనలు, అయినప్పటికీ చట్టపరంగా లేకపోయినప్పటికీ ప్రాథమికాంశాలు విశదపరిచే తీర్పుకు ముఖ్యమైన పునాది."

ఈ ముఖ్యమైన వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడానికి , ఒకరు ఎల్లప్పుడూ నిరంతర తీవ్రతతో పరిశీలించాల్సి ఉంటుందని రచయితలు చెబుతున్నారు — మొదటిది లేకుండా రెండవది నిలబడలేని

<u>**విధంగా స్థిరమైన నిర్ణయానికి చాలా ప్రాథమికమైన అడ్డంకిని కనుగొనడానికి ప్రయత్నించే నిర్ణయం. దీని కంటే తక్కువ ఏమీ చేయదు. ఈ విచారణకు సంతృప్తికరంగా సమాధానం ఇచ్చినప్పటికీ, మరో పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని డిక్సన్, జె . సూచించారుః అనగా , నిర్ణయం యొక్క "తక్షణ పునాది" అనేది కేవలం "ఒక ప్రతిపాదన యాదృచ్ఛిక లేదా అనుబంధం మాత్రమే, అనగా ముగింపుకు మద్దతు ఇచ్చే తర్కంలో భాగం కంటే ఎక్కువ కాదు." ఇది బాగా స్థిరపడింది, పైన పేర్కొన్న రచయితల అభిప్రాయం, "కేవలం తర్కంలో ఒక అడుగు సరిపోదు. ప్రాథమిక సామాన్య చట్టం న్యాయ ధర్మ శాస్త్ర సూత్రం కంటే తక్కువ కాదు, లేదా వాస్తవం లేదా రెండూ, గణనీయమైన నిర్ణయానికి ప్రాథమికమైనవి.**</u>

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

45. ప్రాథమిక లేదా యాదృచ్ఛిక నిర్ణయం మధ్య తేడాను గుర్తించడానికి సమర్థవంతమైన పరీక్ష, సంబంధిత నిర్ణయం నిర్ణయానికి అంత ముఖ్యమైనదా అనే విచారణపై ఆధారపడి ఉంటుంది, అది లేకుండా నిర్ణయం స్వతంత్రంగా నిలబడజాలదు. ఏదైనా సంకల్పం, ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా లేదా లాంఛనప్రాయంగా, అవి ప్రాథమిక ప్రాథమిక స్వభావం కలిగి ఉండకపోతే పూర్వ నిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) యొక్క వినియోగానికి దారితీయలేవు. పైన రూపొందించిన వ్రాతపూర్వక నిదర్శనంతో కూడిన దరఖాస్తుతో కలిపి 21.04.2006 నాటి హైకోర్టు ఉత్తర్వును సరళంగా చదివినప్పుడు, పైన పేర్కొన్న క్రమంలో సాధారణ వ్యవహారాధికారం (జిపిఎ) కి సంబంధించి పరిశీలన నిజంగా కేవలం యాదృచ్ఛిక నిర్ధారణ అని మేము కనుగొన్నాము. మొదటి ఎస్ సి ఎన్ జారీ చేసినందుకు 1317 ఫస్లీ చట్టం సెక్షన్ 166బి కింద స్వయంగా (సుమోటో) పునస్సమీక్ష అధికారాలను తొలగించడం గురించి ప్రాథమికంగా వ్యవహరించినందున, అప్పగింత (అసైన్ మెంట్) షరతుల ఉల్లంఘనకు సంబంధించిన ఆరోపణలతో కాదు. వాస్తవానికి, మొదటి ఎస్ సి ఎన్ చట్టపరంగా చెడ్డదని మరియు అధికార పరిధి లేనిదని పరిగణించబడింది, ఎందుకంటే ఇది ప్రధానంగా పాత నిబంధనల ప్రకారం సంబంధిత భూమిని తప్పుగా అప్పగించబడిన మరియు ముప్పై సంవత్సరాల కంటే ఎక్కువ కాలం తర్వాత అప్పగింత (అసైన్ మెంట్)కు భంగం కలిగించాలని ప్రయత్నించినట్లు పేర్కొంటూ అక్రమాల ఆధారంగా జారీ చేయబడింది. ఇది 1317 ఫస్లీ చట్టం సెక్షన్ 166బి కింద స్వయంగా (సుమోటో) పునస్సమీక్ష అధికారాలను ప్రేరేపించినందుకు స్థిరపడిన చట్టానికి విరుద్ధంగా ఉందని నిర్ధారించబడింది, ఇది హైకోర్టు 21.04.2006 నాటి ఉత్తర్వులో చేసిన ఏకైక ప్రాథమిక నిర్ణయం. తత్ఫలితంగా , ఎం.ఎ.బక్ష్ మరణం కారణంగా జిపిఎ అనవసరంగా ఇవ్వబడిందని కనుగొనడం అనేది యాదృచ్ఛిక స్వభావం కలిగి ఉండి, పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) వల్ల దెబ్బతినలేదు.

46. రెండవ ఎస్ సి ఎన్ నిర్మాణాత్మక పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) యొక్క విస్తరించిన సిద్ధాంతం ద్వారా నిరోధించబడుతుందా అనే దాని మీద మన దృష్టిని నిలపవలసిన ఇతర అంశం. కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి మరియు న్యాయ నిర్ణయాలకు అంతిమత్వం తీసుకురావడానికి ప్రజా విధానంలో భాగంగా ఈ సిద్ధాంతాన్ని కాలక్రమేణా కోర్టులు రూపొందించాయి. స్టేట్ ఆఫ్ యూపీ వర్సెస్ నవాబ్ హుస్సేన్ ((1977) 2 ఎస్ సి సి 806) కేసులో ఈ కోర్టు ఈ సూత్రాన్ని అనర్గళంగా వివరించింది:—

“3. ఎస్టోపెల్ పర్ రెమ్ జుడికాటమ్ సూత్రం అనేది సాక్ష్య నియమం. మార్జిన్సన్ వర్సెస్ బ్లాక్బర్న్ బరో కౌన్సిల్ [(1939) 2 కెబి 426 పేజీ 437], కేసులో పేర్కొన్నట్టుగా దీనిని "చర్య యొక్క కారణాన్ని తిరిగి ధృవీకరించడాన్ని నిషేధించే సాక్ష్యము యొక్క విస్తృత నియమం" అని చెప్పవచ్చు. ఈ సిద్ధాంతం రెండు వివరణలపై ఆధారపడి ఉంటుంది: (i) ప్రజా విధానం విషయంగా సమాజం యొక్క సాధారణ ప్రయోజనాల దృష్ట్యా వివాదాలను తుది ముగింపు కోసం న్యాయ నిర్ణయాల యొక్క అంతిమత్వం మరియు నిశ్చయాత్మకత, మరియు (ii) వ్యక్తి యొక్క ప్రయోజనాల దృష్ట్యా వ్యాజ్యానికి సంబంధించిన అనేక దావాల నుండి అతను రక్షించబడాలి . అందువల్ల ఇది ఒకప్పుడు తీర్పు ఇవ్వబడిన విషయాల పునరారంభించడానికి ఆటంకం కలిగించడం ద్వారా ప్రజా ప్రయోజనానికి మాత్రమే కాకుండా వ్యక్తిగత ప్రయోజనానికి కూడా ఉపయోగపడుతుంది. అందువల్ల అదే పౌర సహాయం కోసం అదే చర్య కోసం రెండవ తీర్పును పొందడం అనుమతించబడదు, లేకపోతే వివాదాస్పద స్ఫూర్తి సమాన అధికారం యొక్క విరుద్ధమైన తీర్పులకు మాత్రమే కాక, అనేక చర్యలకు దారితీయవచ్చు మరియు న్యాయ పరిపాలనలో అపకీర్తి వ్యాపింపజేయవచ్చు. చర్యకు కారణం దావా వివాదానికి దారితీస్తుంది, అందుకే తీర్పుకు దారితీసే చర్యకు కారణం దాని గుర్తింపును మరియు శక్తిని కోల్పోవాలని మరియు తీర్పు ప్రకటించేటప్పుడు తీర్పులో విలీనం కావాలని కోర్టులు గుర్తించడం అవసరం. అందువల్ల ఇది తీర్పును తట్టుకుని నిలబడలేదు , లేదా అదే వాస్తవాలపై చర్య తీసుకోవడానికి మరొక కారణానికి దారితీయదు. దీనిని పూర్వనిర్ధారిత సిద్ధాంతం(రెస్ జుడికాటా) యొక్క సాధారణ సూత్రంగా పిలుస్తారు.

4. కానీ ఒకే రకమైన వాస్తవాలు రెండు లేదా అంతకంటే ఎక్కువ చర్యలకు దారితీయవచ్చు . అటువంటి సందర్భంలో ఒక వ్యక్తి ఒక సమయంలో ఒక చర్య యొక్క కారణాన్ని ఎంచుకోవడానికి మరియు దావా వేయడానికి మరియు తదుపరి వ్యాజ్యం కోసం మరొకదానిని రిజర్వ్ చేయడానికి అనుమతించబడితే, అది వ్యాజ్యం యొక్క భారాన్ని పెంచుతుంది. అందువల్ల కోర్టులు అటువంటి చర్యను దాని ప్రక్రియ యొక్క దుర్వినియోగంగా పరిగణించాయిమరియు సోమెర్ వెల్, ఎల్. జె. దీనికి సమాధానంగా గ్రీన్ హాల్గ్ వర్సెస్ మల్లార్డ్ [(1947) ఆల్ ఈఆర్ 255 పేజీ 257 లో ఈ విధంగా చెప్పారు:

“ఈ ప్రయోజనం కోసం కోర్టు వాస్తవానికి నిర్ణయించమని కోరిన సమస్యలకు మాత్రమే పరిమితం కాదని, ఇది వ్యాజ్యం యొక్క అంశంలో చాలా స్పష్టంగా ఉన్న సమస్యలు లేదా వాస్తవాలను కవర్

**చేస్తుందని, వాటికి సంబంధించి కొత్త విచారణను ప్రారంభించడానికి అనుమతించడం అధికారులు కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని స్పష్టంగాప్రస్తావించవచ్చని నేనుభావిస్తున్నాను.”**

**అందువల్ల ఇది అదే సూత్రం యొక్క మరొక ఇంకా సమానంగా అవసరమైన మరియు సమర్ధవంతమైన అంశం, ఎందుకంటే ఇది వివాదాస్పద వ్యాజ్యమాడే వ్యక్తిని లొంగదీసుకోవడమనే సాధారణ సూత్రాన్ని తగిన విధంగా రూపొందించడం ద్వారా పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) యొక్క ప్రతిబంధకాన్ని పెంచడంలో సహాయపడుతుంది. అందుకే ఈ ఇతర నియమాన్ని కొన్నిసార్లు నిర్మాణాత్మక పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) అని పిలుస్తారు, ఇది వాస్తవానికి, సాధారణ సూత్రం యొక్క ఒక అంశం లేదా విస్తరణ.”**

**(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)**

47. రెండవ ఎస్ సి ఎన్ లో ప్రస్తావించిన సమస్యలపై పైన వివరించిన విధంగా మొదటి స్థానంలో ఎన్నడూ తీర్పు ఇవ్వలేదు అనే సాధారణ కారణం వల్ల నిర్మాణాత్మక పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) ప్రస్తుత సందర్భంలో వర్తించదు . అప్పగింత (అసైన్ మెంట్) షరతులను ఉల్లంఘించినందుకు తాజా చర్యలను ప్రారంభించడానికి రెవెన్యూ అధికారులు స్పష్టంగా అనుమతించబడినందున, 21.04.2006 నాటి ఉత్తర్వులో హైకోర్టు ఇచ్చిన స్వేచ్ఛను దృష్టిలో ఉంచుకుని, మునుపటి ప్రొసీడింగులలో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించాలని అభ్యర్థన అసంబద్ధం. అందువల్ల హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) ఈ స్వేచ్ఛ 'భవిష్యత్ ఉల్లంఘనలకు మాత్రమే' కాదని, సింగిల్ జడ్జి 21.04.2006 నాటి ఉత్తర్వులో సూచించినట్లు , ఎందుకంటే ఇది 21.04.2006 నాటి ఉత్తర్వుపై హైకోర్టు ఇచ్చిన స్వేచ్ఛను వాడుకలో వ్యవహారదూరమొనరిస్తుంది. 21.04.2006 నాటి ఉత్తర్వు ద్వారా హైకోర్టు మంజూరు చేసిన స్వేచ్ఛను దృష్టిలో ఉంచుకుని, రెండవ ఎస్ సి ఎన్ కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేయడం గాని లేదా నిర్మాణాత్మక పూర్వనిర్ధారిత సిద్ధాంతాన్ని (రెస్ జుడికాటా) ఆకర్షించడంగాని చేయమని మేము భావిస్తున్నాము.

48. పైన పేర్కొన్న చర్చ మరియు పరిశీలనల వెలుగులో, రెండవ ఎస్ సి ఎన్ నుండి వెలువడే ప్రొసీడింగులు పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) లేదా నిర్మాణాత్మక పూర్వనిర్ధారిత సిద్ధాంతం (రెస్ జుడికాటా) యొక్క విస్తరించిన సిద్ధాంతం ద్వారా నిరోధించబడలేవని మేము భావిస్తున్నాము.

**సి. 2 స్వయానా పునర్విచారణాధికారాల వినియోగం:**

49. స్వయానా (సుమోటో) ఏర్పరచిన పునర్విచారణాధికారాలను అందించడం మరియు రెండవ ఎస్ సి ఎన్ జారీ చేయడం చట్టపరంగా తప్పు అని అప్పీలుదారులు తీవ్రంగా వాదించారు, ఎందుకంటే సంబంధిత భూమిని మొదట అప్పగించబడిన 45 సంవత్సరాల తర్వాత మరియు అమ్మకపు పత్రాలు అమలు చేయబడిన 15 సంవత్సరాల తరువాత ఇది ప్రారంభించబడింది. ఈ దశలో, మేము మొదట ఇబ్రహీంపట్నం తాలూక్ వ్యవసాయ కూలీ సంఘం వర్సెస్ కె.సురేశ్ రెడ్డి [(2003)7ఎస్.సి.సి.667] కేసులో ఈ కోర్టు స్వయంగా (సుమోటో) పునర్విచారణాధికారాల వినియోగానికి సంబంధించి చేసిన పరిశీలనలను ఈ దిగువన సూచిస్తున్నాము:-

"9. ...... స్వయానా (సుమోటో) పునర్విచారణ అధికారాన్నిఉపయోగించడం అనేది ప్రతి కేసులోని వాస్తవాలు మరియు పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. మోసం జరిగిన సందర్భాల్లో, ఈ అధికారాన్ని మోసాన్ని గుర్తించిన లేదా కనుగొన్న తేదీ నుండి సహేతుకమైన సమయంలో అమలు చేయవచ్చు. అటువంటి అధికారాన్ని వినియోగించుకునేటప్పుడు, గణనీయమైన సమయం గడిచేకొద్దీ స్థిరాస్తిపై తృతీయ పక్షాల హక్కులపై ప్రభావం, తదుపరి విశ్వసనీయ బదిలీల ద్వారా చేతులు మారడం, ఇతర చట్టాల నిబంధనల ప్రకారం (ల్యాండ్ సీలింగ్ చట్టం వంటివి ) అంతిమంగా వచ్చే ఆదేశాలు వంటి అనేక అంశాలను గుర్తుంచుకోవాలి. అందువల్ల, పరిమితి కాలం ఏ తేదీ నుండి ప్రారంభమవుతుందో, ఏ వ్యవధిలోపు స్వయానా(సుమోటో) అధికారాన్ని ఉపయోగించాలో పేర్కొనకుండా, చట్టంలోని సెక్షన్ 50బి లోని సబ్ సెక్షన్ (4) లో, "ఏ సమయంలోనైనా" అనే పదాలను ఉపయోగించబడినట్లుగా తెలుస్తోంది, తద్వారా పార్టీల హక్కుల చట్టం మరియు స్వభావం దృష్ట్యా ప్రతి కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులను బట్టి మోసం కనుగొనబడిన తేదీ నుండి సహేతుకమైన వ్యవధిలో స్వయానా (సుమోటో) అధికారాన్ని ఉపయోగించవచ్చు. చట్టంలోని సెక్షన్ 50బి లోని సబ్ సెక్షన్ (4) లోని "ఏ సమయంలోనైనా" అనే పదాల వాడకాన్ని అక్షరాల వారీగా కఠినంగా చదవలేరు. దీనిని సందర్భోచితంగా మరియు సహేతుకంగా చదివి అర్థం చేసుకోవాలి. "ఏ సమయంలోనైనా" అనే పదాలు నిఘంటువు అర్థం ఆధారంగా ఎవరైనా ముందుకు సాగవలసి వస్తే, చట్టంలోని సెక్షన్ 50బి లోని సబ్ సెక్షన్ (4) కింద స్వయానా (సుమోటో) అధికారాన్ని దశాబ్దాల తర్వాత కూడా ఉపయోగించబడవచ్చు, ఆపై అది అస్థిర స్థితికి దారితీయడమే కాకుండా, ఇది అనిశ్చితి మరియు సంక్లిష్టతలకు దారితీస్తుంది, అది కూడా స్థిరాస్తులపై పార్టీల హక్కులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఆమోదించిన ఆదేశాల వెలుగులో సంపాదించిన పార్టీల హక్కుల యొక్క అంతిమత్వం మరియు ఖచ్చితత్వాన్ని సాధించే ఆదేశాలకు పవిత్రత ఉండాలి. "ఏ సమయంలోనైనా"

**స్వయానా (సుమోటో) శక్తిని ఉపయోగించడం అంటే రోజులు, నెలలు లేదా సంవత్సరాలు వంటి నిర్దిష్ట కాలం నిర్దిష్ట తేదీ నుండి లెక్కించబడదు (సిక్) (స్పష్టత అవసరం). కానీ దాని అర్థం "ఏ సమయంలోనైనా" అన్నది మార్గనిర్దేశించాయని మరియు ఏకపక్షంగా ఉండాలన్న అర్థం కాదు. ఈ నేపథ్యంలో, పరిమితి విషయంలో సూచించిన వ్యవధి లేని సంధర్భంలో ప్రతి కేసులోని వాస్తవాలు మరియు పరిస్థితులను బట్టి "ఏ సమయంలోనైనా" అనేది సహేతుకమైన సమయంలో అర్థం చేసుకోవాలి."**

(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)

50. రెండవ ఎస్ సి ఎన్ 1992 సంవత్సరంలో అమలు చేయబడిన అమ్మకపు పత్రాల ద్వారా యాజమాన్య హక్కులను బదిలీ చేయడం ద్వారా అప్పగింత (అసైన్ మెంట్) షరతులను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నట్టుగా నమోదు చేయబడిన విషయం. ఏదేమైనా, మొదటి ఎస్ సి ఎన్ ప్రకారం పార్టీలు వ్యాజ్యంలో నిమగ్నమై ఉన్నందున, 2006 వరకు ఉన్న వ్యవధిని లెక్కించలేమని మా అభిప్రాయం, మరియు హైకోర్టు 21.04.2006 నాటి ఉత్తర్వులో స్వేచ్ఛను ఇచ్చిన తర్వాతే రెండవ ఎస్ సి ఎన్ జారీ చేయబడుతుంది. ఆ స్వేచ్ఛను మంజూరు చేయడం వెనుక ఉన్న కారణాలను మనం ఇప్పటికే చాలా వివరంగా చర్చించాము మరియు దానిని పునరుద్ఘాటించాల్సిన అవసరం లేదు. ఈ కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులలో మరియు కాలానుగుణమైన సంఘటనలను గమనించినప్పుడు, రెండవ ఎస్. సి. ఎన్. ను జారీ చేసేటప్పుడు అప్పీలుదారులు పేర్కొన్న విధంగా విపరీతమైన ఆలస్యం కారణంగా స్వయానా (సుమోటోగా) పునర్విచారణ అధికారాన్ని వినియోగించడంలో విఫలం కాలేదని మేము సంతృప్తి చెందాము.

**సి.3. అప్పగించబడిన భూములపై వర్తించే చట్టం:**

51. రెండవ ఎస్ సి ఎన్ యొక్క చెల్లుబాటును మేము నిశ్చయంగా నిర్ణయించిన తర్వాత, అప్పీలుదారులు క్లెయిమ్ చేసినట్లుగా 1953 సంవత్సరంలో లేదా 1961లో తాత్కాలిక పట్టాలు జారీ చేయబడినప్పుడు సంబంధిత భూమిని అప్పగించారా లేదా అనేది మా పరిశీలనకు వచ్చిన తదుపరి అంశం. ఏదేమైనా, చెప్పబడిన అంశాన్ని పరిశీలించే ముందు, గ్రహీతలకు (అసైనీలకు) మంజూరు చేసిన ఆక్యుపెన్సీ హక్కుల స్వభావానికి సంబంధించి సీనియర్ న్యాయవాది శ్రీ వేణుగోపాల్ చేసిన వాదనను అంగీకరించడానికి మా అశక్తతను వ్యక్తం చేస్తున్నాము. సంబంధిత పత్రాలలో, ముఖ్యంగా తాత్కాలిక పట్టాలు, మొదటి మరియు రెండవ ఎస్ సి ఎన్ లలో ఉన్న అంశాలను, అలాగే శ్రీ గిరి

తీసుకున్న వైఖరిని సరళంగా చదివినప్పుడు, సంబంధిత భూమి మంజూరు అనేది ఒక అప్పగింత (అసైన్ మెంట్) స్వభావాన్ని కలిగి ఉందని , మేము సందేహించడానికి ఎటువంటి కారణము లేదు , మరియు పరిమిత అనువంశిక హక్కు ఏ రూపంలోనూ లేదు.

52. ఇక అప్పగింత (అసైన్ మెంట్) తేదీకి సంబంధించి అసలు అప్పగింత (అసైన్ మెంట్) తాత్కాలిక పట్టాలు జారీ చేసే సమయంలో మాత్రమే జరిగిందని, దానికి ముందు ఏ సమయంలోనైనా జరగలేదని ప్రతివాది వైఖరితో మేము పూర్తిగా అంగీకరిస్తున్నాము. రికార్డులో తీసుకువచ్చిన పత్రాలను పరిశీలించిన తరువాత, అవి కేవలం తాత్కాలిక పట్టాల జారీకి ముందు అంతర శాఖా సమాచార సేకరణ , అప్పగింత (అసైన్ మెంట్) ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నట్లు మేము కనుగొన్నాము. 28.10.1953 నాటి పత్రంపై అప్పీలుదారు ఆధారపడటం నిరాధారమైనది, ఎందుకంటే అది కార్యనిర్వాహకుడి అనుమతిని మాత్రమే తెలియజేసింది తప్ప మరేమీ కాదు. వాస్తవానికి, మంజూరు చేసిన భూమి విస్తీర్ణాన్ని 142 ఎకరాల 39 గుంటలకు తగ్గించిన తర్వాత మాత్రమే అప్పగించాలన్న వాస్తవాన్ని 04.06.1960 నాటి లేఖ బహిర్గతమొనరిస్తుంది. దీనికి సంబంధించి, ఈ కోర్టు పదేపదే నిర్ధారించింది మరియు ఇటీవల మహాదేవ్ వర్సెస్ సోవన్ దేవి (2022 ఎస్.సి.సి ఆన్లైన్ ఎస్.సి 1118) కేసులో పునరుద్ఘాటించబడింది:—

“14. **<u>తగు విధమైన నిర్ణయం కోసం అంతర శాఖా సమాచారాల తగిన నిర్ణయం కోసం పరిశీలనలో ఉన్నాయని, మరియు ఏదైనా హక్కును పొందడానికి ప్రాతిపదికగా ఆధారపడలేమని బాగా స్థిరపడింది. ఈ కోర్టు ఓంకార్ సిన్హా వర్సెస్ సహదత్ ఖాన్ కేసులో వెలువరించిన తీర్పులో ఈ విషయాన్ని పరిశీలించింది.</u> కేవలం దస్త్రం (ఫైల్) పై ఏదైనా వ్రాయడం ఉత్తర్వుకు సమానం కాదని నిర్దారించడానికి బచ్చిత్తర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు సూచించబడింది. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానికి సమానం కావడానికి ముందు, రెండు విషయాలు అవసరం. మొదటిది, ఆర్టికల్ 166 లోని క్లాజ్ (1) ప్రకారం ఉత్తర్వు గవర్నర్ పేరిట వ్యక్తం చేయబడాలి మరియు రెండవది, ఆపై అది ఆ విధంగా తెలియపరచబడాలి. ఇప్పటికే సూచించినట్లుగా, రెవెన్యూ కార్యదర్శి నిర్ణయాన్ని సవరిస్తూ అధికారిక ఉత్తర్వు ఎప్పుడూ జారీ కాలేదు. అటువంటి ఉత్తర్వు రూపొందించబడే వరకు, రాష్ట్ర ప్రభుత్వం, మా అభిప్రాయం ప్రకారం, దస్త్రం (ఫైలు) లో పేర్కొన్న దానికి కట్టుబడి ఉన్నట్లు పరిగణించబడదు.**”

అదేవిధంగా, పై పేరాలో తిరిగి పేర్కొనబడిన బచ్చిత్తర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు (ఎ ఐ ఆర్ 1963 ఎస్ సి 395) కేసులో ఈ కోర్టు తీర్పు వివరణ:-

**"9. అందువల్ల, అసలు అతను వాస్తవానికి అలాంటి ఉత్తర్వు ఇచ్చాడా అనేదే ప్రశ్న. కేవలం దస్త్రం (ఫైల్) పై ఏదైనా వ్రాయడం అనేది ఉత్తర్వుకు సమానం కాదు. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుకు సమానం కావడానికి ముందు రెండు విషయాలు అవసరం. ఆర్టికల్ 166 లోని క్లాజ్ (1) ప్రకారం గవర్నర్ పేరిట ఉత్తర్వు వ్యక్తం చేయబడాలి, ఆపై దానిని తెలియజేయాలి. ఇప్పటికే సూచించినట్లుగా, రెవెన్యూ కార్యదర్శి నిర్ణయాన్ని సవరిస్తూ అధికారిక ఉత్తర్వు ఎప్పుడూ జారీ కాలేదు. అటువంటి ఉత్తర్వు రూపొందించబడే వరకు, రాష్ట్ర ప్రభుత్వం, మా అభిప్రాయం ప్రకారం, దస్త్రం (ఫైలు) లో పేర్కొన్న దానికి కట్టుబడి ఉన్నట్లు పరిగణించలేము. ఈ విషయం తన వద్ద ఉన్నంత వరకు రెవెన్యూ మంత్రి తన వ్యాఖ్యలను లేదా నిమిషాలను దస్త్రం (ఫైల్) పై కొట్టివేసి తాజాగా వ్రాయగలరు."**

53. అందువల్ల, అప్పగింత (అసైన్ మెంట్) 21.10.1961 తేదీన మాత్రమే జరిగిందనడానికి మాకు ఏ విధమైన అనుమానం లేదు, అనగా , తాత్కాలిక పట్టాలు జారీ చేయబడినప్పుడు. 1953 నుండి గ్రహీతలు (అసైనీలు) స్వాధీనంలో ఉన్నారని హైకోర్టు ఉత్తర్వులో చేసిన పరిశీలన , రికార్డులో దాఖలు చేయబడిన పత్రాల నేపథ్యంలో వాస్తవంగా పొరపాటు అని కూడా మేము నొక్కి చెప్పదలచుకున్నాము , ఎందుకంటే వారిలో ఎవరూ ఈ వైఖరికి మద్దతు తెలుపరు , ఎస్ సి ఎన్ లకు ప్రతిస్పందనగా సమర్పించబడిన వివరణలలో గ్రహీతలు (అసైనీలు) తమకు 1960 లోనే ఆధిపత్యం స్వాధీనపరచబడిందని పేర్కొనడంతో సహా. ఏదేమైనా, కేటాయింపు 21.10.1961న వర్తించే విధంగా ఒప్పగింత (అసైన్ మెంట్) చట్టపరమైన పాలన ద్వారా నిర్వహించబడుతుంది కాబట్టి, పైన పేర్కొనబడిన వాస్తవికత తప్పు అని మేము జోడించడానికి తొందరపడుతున్నాము. సంబంధిత భూమిని గ్రహీతలు (అసైనీలు) స్వాధీనం చేసుకున్న తేదీకి సంబంధించి హైకోర్టు చేసిన పరిశీలన అసంబద్ధం.

54. ఆ సమయంలో అమలులో ఉన్న 1958 సర్క్యులర్, అలాగే జి. ఓ. ఎం.1122 సంబంధిత భూమికి స్పష్టంగా వర్తిస్తాయని కూడా స్పష్టం అవుతుంది.1958 సర్క్యులర్ యొక్క దరఖాస్తు విలువను తగ్గించే 1958 వివరణ రూల్ 7 (ఎ) కి సంబంధించిన నిబంధన దృష్ట్యా ఆకర్షించబడలేదు. రూల్ 7 (ఎ) ప్రకారం ప్రస్తుత కేసులో కేటాయించిన ప్రతి గ్రహీతకు (అసైనీకి) సాగు కోసం సుమారు 7 ఎకరాల 6 గుంటల భూమి మంజూరు చేయబడింది , ఇది 1958 వివరణను వర్తింపజేయడానికి

అవసరమైన "6 ఎకరాల పొడి లేదా 21/2 ఎకరాల తడి భూమి" పరిమితి కంటే చాలా ఎక్కువ. అవసరమైన పర్యవసానంగా, 1958 సర్క్యులర్ మరియు జిఓఎం 1122లో అందించిన విధంగా సంబంధిత భూమి యొక్క అన్యాక్రాంతంపై షరతులతో కూడిన ప్రతిబంధకం ఉందని మేము భావిస్తున్నాము. 1950 అప్పగించబడిన లావోనీ నిబంధనల ప్రకారం 'రెగ్యులర్' లేదా 'స్పెషల్ లావోనీ' కింద భూములు కేటాయించబడ్డాయా అనే విషయం పర్యవసానంగా అకడమిక్ గా మారుతుంది మరియు దానికి సంబంధించి మా అభిప్రాయాన్ని తెలియజేయడం అవసరం అని మేము భావించడం లేదు.

55. చివరగా , అన్యాక్రాంతానికి సంబంధించి ఏదైనా షరతును అమలు చేయడానికి 1317 ఫస్లీ చట్టంలోని సెక్షన్ 58ఎ కింద పరిగణించబడిన విధంగా అధిసూచన(నోటిఫికేషన్) యొక్క తప్పనిసరి అవసరాన్ని పాటించకపోవడం గురించి అప్పీలుదారు వాదనపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలి. ప్లాట్ నెంబర్ 338 నుండి పంపిన లేఖలోని ఈ క్రింది పేరాపై ఈ విషయంలో అమితంగా ఆధారపడటం జరిగింది, సంబంధిత భూమి ఉన్న జిల్లా కోసం సెక్షన్ 58–ఎ క్రింద ఎటువంటి అధిసూచన (నోటిఫికేషన్) ప్రచురించబడలేదని ఇతర విషయాలతో పాటుగా పేర్కొంటూ:-

**“45. తెలంగాణ ఏరియా ల్యాండ్ రెవెన్యూ చట్టంలోని సెక్షన్ 58ఎ క్రింద ఏదైనా భూమిని ఆక్రమించుకునే హక్కు చట్టం విస్తరించి ఉన్న ఏ గ్రామం లేదా ప్రాంతంలోని భూభాగానికి సంబంధించి నోటిఫై చేయబడిన ఆక్రమిత భూమిని బదిలీ చేయడానికి పరిమితిని విధించింది, సెక్షన్ 54 అధిసూచన (నోటిఫికేషన్) తేదీ తర్వాత ఇవ్వబడిన కలెక్టర్ యొక్క మునుపటి అనుమతి పొందకుండా బదిలీ చేయబడదు. సెక్షన్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అధిసూచన (నోటిఫికేషన్) జారీ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అడ్వకేట్ జనరల్ అంగీకరించారు. 58ఎ సెక్షన్ కింద మంజూరు చేసిన పట్టా ఆక్రమిత భూమి బదిలీని నిషేధిస్తూ ప్రచురించబడింది.**

**54. ఇదే విషయాన్ని ఈ కోర్టు డబ్ల్యుపి నెం. 144/75 లో 06.12.1976 తేదీన నమోదు చేసింది.**

**55. పైన పేర్కొన్న కారణాల వల్ల, ప్రభుత్వం నిబంధనలను రూపొందించి, అధిసూచన (నోటిఫై) చేసినప్పటికీ, దానిని సెక్షన్ ఉద్దేశించినట్లుగా అధిసూచనగా పరిగణించలేమని మేము భావిస్తున్నాము. తెలంగాణ ఏరియా ల్యాండ్ రెవెన్యూ చట్టంలోని సెక్షన్ 58ఎ, కలెక్టర్ నుండి మునుపటి అనుమతిని పొందడానికి, ఈ చట్టం విస్తరించిన ప్రాంతంలోని ఏదైనా గ్రామం లేదా ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయవలసి ఉంటుంది. అందువల్ల, సవరించిన అప్పగింత (అసైన్**

**మెంట్) విధానంలో 25.07.1958 తేదీన జారీ చేయబడిన జీవో నెం. 1406 లోని రూల్ VI (ii) అటువంటి అధిసూచన (నోటిఫికేషన్) జారీ చేయబడే వరకు అమలులోకి రాదు."**

**(ప్రాముఖ్యత వివరణ ఇవ్వబడింది)**

**56.** అయితే, ప్లాట్ నెం. 338 (ఎన్ 6) నుండి పంపిన లేఖలోని నిర్ణయంలోని తరువాతి భాగం సెక్షన్ 58-ఎ కి అనుగుణంగా వర్తింపజేయడాన్ని స్పష్టీకరిస్తుందన్న విషయాన్ని ఇక్కడ పేర్కొనడం సముచితం:-

